http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 29 మార్చి 2025

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.
ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## అత్యంత శక్తిమంతుల జాబితాలో

# సీఎం రేవంత్ రెడ్డి

### 2025 సంవత్సరానికి ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ జాబితా

### వంద మంది అత్యంత శక్తిమంతుల్లో 28వ స్థానం

### గతేడాదితో పోల్చితే 11స్థానాలు మెరుగైన సీఎం స్థానం



ఢిల్లీ

తన పరిపాలనా నైపుణ్యం.. ప్రభావంతమైన రాజకీయంతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యంత శక్తిమంతమైన నాయకునిగా నిలిచారు. ద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ 2025 సంవత్సరానికి సంబంధించి దేశంలోని వివిధ రంగాల్లో అత్యధిక శక్తిమంతులైన 100 మంది ప్రముఖులతో జాబితా విడుదల చేసింది. ఈ జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 28వ స్థానం దక్కించుకున్నారు. 2024 సంవత్సరపు జాబితాలో 39 స్థానంలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడాది కాలంలోనే ఏకంగా 11 స్థానాలు ఎగబాకి 28వ స్థానానికి చేరుకోవడం విశేషం. దేశంలో రాజకీయ, వ్యాపార, క్రీడా, వినోద రంగాల్లో అత్యంత ప్రభావవంతమైన వ్యక్తులు ఈ జాబితాలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర పాలనలో తీసుకువచ్చిన మార్పులు, వ్యూహాత్మక రాజకీయ కార్యకలాపాలు, దేశవ్యాప్తంగా ఇండియా కూటమిలో పోషిస్తున్న ప్రముఖమైన పాత్రతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ గుర్తింపు లభించింది. తనదైన దూకుడుతో భారత రాజకీయాల్లో ఆయన చూపుతున్న ప్రభావం, నాయకత్వ లక్షణాలతో ఆయన ర్యాంకు మెరుగుపడింది. ఒక ప్రాంతీయ నాయకుడినే కాకుండా దేశంలోనే అత్యంత శక్తిమంతమైన, చురుకైన ముఖ్యమంత్రుల్లో ఒకరిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిర్భవించారు. ఈ జాబితాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఇండియా కూటమిలోని ఇతర ప్రముఖులైన సీఎంల సరసన నిలిపింది. ప్రాంతీయ అవసరాలను జాతీయ ప్రాధాన్యతలతో సమన్వయం చేయగలిగిన మేధో సంపత్తి, వ్యూహాత్మక దృక్పథం రేవంత్ రెడ్డిని కీలక నాయకునిగా నిలిపేలా చేశాయి. - మిగతా3లో

## పదేండ్ల కేసీఆర్ పాలనలో

# సౌ'భాగ్యనగరం'



- 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయి
- అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది



# మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్

# వేగవంతం చేయాలి

- బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణమే చెల్లింపులు
- ఏ గ్రామంలోనూ త్రాగునీటి సమస్య రావొద్దు
- జూన్ చివరినాటికి వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు పూర్తికావాలి
- మడికొండ డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




హైదరాబాద్

పైలట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని , బేస్‌మెంట్ పూర్తయిన ఇండ్లకు తక్షణం చెల్లింపులు జరపాలని వరంగల్ జిల్లా ఇన్ ఛార్జి , రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం సచివాలయం లో వరంగల్ స్మార్ట్ సిటీ పనులు , వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, త్రాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై పంచాయితీ రాజ్ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క, అటవీ , దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి ఉమ్మడి వరంగల్ జిల్లా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా శాసనసభ్యులు, కలెక్టర్లు తదితర అధికారులు పాల్గొన్నారు. - మిగతా3లో

# ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హెూదా కల్పించలేం

- తేల్చిచెప్పిన కేంద్ర ప్రభుత్వం
- రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది.
- రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని స్పష్టం
- కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోంది
- ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదు



ఢిల్లీ:

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం వెనక్కు పంపింది. కృష్ణా నదీ జలాల వినియోగంపై రెండు రాష్ట్రాల మధ్య ప్రస్తుత వివాదం సుప్రీంకోర్టులో ఉందని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కృష్ణా ట్రిబ్యునల్2 ఇందుకు సంబంధించిన విచారణ చేపడుతోందని కేంద్ర జలశక్తి శాఖ అధికారులు ప్రస్తావించారు. కోర్టు వివాదం నేపథ్యంలో.. ఈ ప్రాజెక్టు టెక్నో ఎకనామిక్ రిపోర్ట్‌ను పరిగణనలోకి తీసుకోవడం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్రానికి తిరిగి పంపినట్లు లోక్‌సభలో కేంద్రం తెలిపింది. 2022 సెప్టెంబర్‌లో ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర జల సంఘానికి ప్రతిపాదనలు పంపిందని కేంద్ర ప్రభుత్వం గుర్తుచేసింది. 2024 డిసెంబర్‌లో ఈ ప్రతిపాదనలు తిప్పి పంపామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. లోక్‌సభలో - మిగతా3లో

## కేంద్రం సంచలనం..

# ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు



- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది

# కేంద్రం సంచలనం.. ఇక మీ మెసేజ్‌లు అన్నీ చదివేస్తారు

**న్యూఢిల్లీ :** మరికొద్ది రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభం కానుంది. అలాంటి వేళ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చని తెలిపారు. అయితే వాటిని ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఓ కంట కనిపెడతారని చెప్పారు. ఆదాయపు పన్ను బిల్లు -2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.
గురువారం లోక్‌సభలో ఆమె మాట్లాడుతూ.. ఈ కొత్త బిల్లు వల్ల కొత్త సాంకేతికతతో పన్ను అమలుకు సంబంధించని వివరాలను ఆమె వివరించారు. క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుందన్నారు. డిజిటల్ ఖాతాల నుండి వచ్చే ఆధారాలను అధికారులు కోర్టులో పన్ను ఎగవేతను నిరూపించడంతోపాటు పన్ను ఎగవేత ఖచ్చితమైన మొత్తాన్ని లెక్కించడానికి ఈ ఆధారాలను అందిస్తాయన్నారు.
ఈ బిల్లును ప్రభుత్వం ఎందుకు తీసుకువచ్చిందంటే..?
ఆదాయపు పన్ను చట్టం 1961 స్థానంలో ఆదాయపు పన్ను బిల్లు -2025ను కేంద్రం తీసుకు వచ్చిందని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం లెక్కల్లో చూపని నగదు, చట్టవిరుద్ధ కార్యకలాపాలను గుర్తించడానికి ఈ బిల్లు అనుమతి ఇస్తుందన్నారు. అక్రమ కార్యకలాపాల కోసం వినియోగిస్తున్న లెక్కల్లో చూపని నగదును గుర్తించేందుకు ఈ బిల్లు ఉపయోగపడుతుందని ఆమె వివరించారు. మొబైల్ ఫోన్లలో ఎన్‌క్రిప్ట్ చేసిన సందేశాలు రూ. 250 కోట్ల లెక్కల్లో లేని నగదును బయటపెట్టాయని గణాంకాలతో సహా ఆమె వివరించారు. అలాగే వాట్సాప్ సందేశాలతో క్రిప్టో ఆస్తులకు సంబంధించిన ఆధారాలు గుర్తించినట్లు తెలిపారు. వాట్సాప్



కమ్యూనికేషన్‌లో రూ. 200 కోట్లు లెక్కల్లో లేని నగదును వెలికి తీయడానికి సహాయ పడిందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఇక గూగుల్ మ్యాప్స్.. నగదును దాచడానికి తరచు సందర్శించే ప్రదేశాలను గుర్తించడంలో సహాయపడిందని ఆమె వివరించారు. బినామీల ఆస్తి యాజమాన్యాన్ని నిర్ణయించడానికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలను సైతం విశ్లేషించామన్నారు. ఈ నూతన బిల్లు ద్వారా అధికారులు ఏమి యాక్సెస్ చేయవచ్చునంటే..
కొత్త బిల్లుతో వాట్సాప్, టెలిగ్రామ్, ఈ మెయిల్ వంటి డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫారమ్‌లను యాక్సెస్ చేసే హక్కును ఆదాయపు పన్ను శాఖ అధికారులకు కల్పిస్తుందని ఆర్థిక మంత్రి వివరించారు. ఇవి కాకుండా అదనంగా, ఆర్థిక లావాదేవీలను దాచడానికి ఉపయోగించే వ్యాపార సాఫ్ట్‌వేర్‌తోపాటు సర్వర్‌లను కూడా ప్రభుత్వం యాక్సెస్ చేస్తుందని స్పష్టం చేశారు. వెల్లడించని ఆదాయం తాలుక వ్యవహారాలను ఈ బిల్లు వెలుగులోకి తీసుకు వస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఆదాయపు పన్ను శాఖ సోదాలు, నగదు స్వాధీన సమయంలో.. వర్చువల్ డిజిటల్ స్థలాలను యాక్సెస్ చేయడానికి ఆ శాఖ అధికారులకు అనుమతి ఇస్తుందన్నారు. ఇది ఈ మెయిల్ సర్వర్‌లు, సోషల్ మీడియా ఖాతాలు, ఆన్‌లైన్‌లో పెట్టుబడితోపాటు వాణిజ్య ప్లాట్‌ఫారమ్‌లు, ఆస్తి యాజమానుల వివరాలను నిల్వ చేసే వెబ్‌సైట్‌లను కవర్ చేస్తుందని సోదాహరణగా ఆమె వివరించారు. కొత్త ఆదాయపు పన్ను బిల్లు 2025, ఫిబ్రవరి 13వ తేదీన లోక్ సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే.

# కశ్మీర్ కనుమరుగేనా

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీయం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవత్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుంటున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యులర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపించొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకంపాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగిపోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యావరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవించిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక




అంచనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, ఆక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222,236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అయితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలుస్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి.ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థితులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతాల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవాహాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది.ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయినప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జలవిద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజెక్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటాయనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్ఫిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బస్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబుతున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహాత్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుండా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివిటీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతాయనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడంలో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

## జస్టిస్ వర్మ బదిలీని నోటిఫై చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ:** పెద్ద ఎత్తున తన నివాసంలో నోట్ల కట్టలు కనిపించిన ఆరోపణలు ఎదుర్కొంటున్న జస్టిస్ యశ్వంత్ వర్మ వ్యవహారంలో మరీ కీలక పరిణామం చోటు చేసుకుంది. దీనిపై ఒకవైపు సీజేఐ ఏర్పాటు చేసిన కమిటీ విచారణ జరుపుతుండగానే, అలహాబాద్ హైకోర్టుకు ఆయనను బదిలీ చేస్తూ సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల తీసుకున్న నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం శుక్రవారంనాడు నోటిఫై చేసింది. భారత రాజ్యాంగంలోని 222వ నిబంధనలోని క్లాజ్ వన్ ద్వారా రాష్ట్రపతి తనకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుని భారత ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మను అలాహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలనే సిఫారసు ఆమోదించారని ఆ ఉత్తర్వు తెలిపింది.



జస్టిస్ వర్మ అలాహాబాద్ హైకోర్టులో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశించినట్టు పేర్కొంది. జస్టిస్ వర్మపై ఆరోపణల దుమారం నేపథ్యంలో ఆయనను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు కొలీజియం ఇటీవల సిఫారసు చేసింది. అయితే ఈ నిర్ణయంతో అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ విభేదించింది. జస్టిస్ వర్మను అలహాబాద్ హైకోర్టుతో సహా దేశంలోని ఏ కోర్టుకు బదిలీ చేయరాదని, ఆయనపై ఉన్న అభియోగాలపై పూర్తి స్థాయి దర్యాప్తు జరపాలని, అభిశంసన చేపట్టాలని, ఆయన పాత కేసుల్లో తీర్పులను కూడా తిరగదోడాలని హైకోర్ట్ బార్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈ క్రమంలోనే జస్టిస్ వర్మపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు ధర్మాసనం శుక్రవారంనాడు కొట్టివేసింది. ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతున్నందున ఈ దశలో ఎఫ్ఐఆర్ నమోదుకు ఆదేశించలేమని స్పష్టం చేసింది.

## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం



**ఢిల్లీ :** మయన్మార్‌ను కుదిపేసిన భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకునేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది. భూకంపం ధాటికి భవనాలు ఊగాయి. బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి. ఓ భవనం కూలడంతో శిథిలాల కింద 50 మంది చిక్కుకున్నారు. నేల మట్టమైన భవనాల కింద వేలాది మంది ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తున్నారు. భారీ భూకంపంతో వేలాది భారీ నిర్మాణాలు నేల మట్టమయ్యాయి. భారీ ఆస్తి నష్టం సంభవించింది. ముఖ్యంగా మయన్మార్‌లో వరుసగా స్వల్ప వ్యవధిలో రిక్టర్ స్కేలుపై 7.7,6.4 భూకంప తీవ్రత నమోదైంది. ఆ భూకంపంపై ప్రధాని మోదీ ద్రిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మయన్మార్‌ను ఆదుకునేందుకు భారత్ సిద్ధంగా ఉందని తెలిపారు. అందరి భద్రత, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నట్లు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. భూకంపం ప్రభావం నేపథ్యంలో మయన్మార్, థాయిలాండ్ దేశాలతో కేంద్రం సంప్రదింపులు జరుపుతుంది. అవసరమైన సహాయాన్ని అందించేందుకు సిద్ధమైంది.
భూమి లోపల.. పది కిలోమీటర్ల మేర భూకంపం
మయన్మార్ వాయువ్య భాగమైన సాగైంగ్‌కు 16కిలోమీటర్ల దూరంలో 10కిలోమీటర్ల లోతులో భూకంపం సంభవించినట్లు యునైటెడ్ స్టేట్స్ జియోలాజికల్ సర్వే తెలిపింది. మయన్మార్‌లో గతంలో కూడా సాగైంగ్‌కు భూకంపాలు సంభవించిన చరిత్ర ఉంది. ఈసారి కూడా అదే ప్రాంతంలో భూకంపం రావడం గమనార్హం.

## ట్రంప్ మరో సంచలన నిర్ణయం



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25% సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు. టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

## అమెరికా, భారత్ మధ్య చర్చలు

**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(ంజూతీతిశ్రీ) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ వేగవంతం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ఈ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యతా అంశమని దీనిని దృష్టిలో పెట్టుకొని కలెక్టర్లు పనిచేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు ప్రభుత్వం నాలుగు విడతలలో చెల్లింపులు చేస్తుందని, మొదటి విడతలో బేస్ మెంట్ లెవెల్ పూర్తయిన ఇండ్లకు లక్ష రూపాయిలు ఇస్తుందని, బేస్ మెంట్ పూర్తయిన ఇండ్ల వివరాలను హౌసింగ్ విభాగానికి పంపిస్తే తక్షణమే చెల్లింపులు చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో ఇండ్ల స్థలాలు లేని అర్హత కలిగిన లబ్దిదారులకు ఇప్పటివరకు కేటాయించని 2 బిహెచ్‌కే ఇండ్లను కేటాయించాలని అలాగే మొండి గోడలతో ఉన్న ఇండ్లను పూర్తిచేయడానికి కాంట్రాక్టర్ ముందుకు రాని పక్షంలో లబ్దిదారులే ఆ ఇండ్లను పూర్తిచేసుకోవడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని లబ్దిదారులను ఎంపిక చేసి ఇండ్లను కేటాయించాలని సూచించారు. వేసవి కాలంలో ఏ గ్రామంలో పట్టణంలోగానీ త్రాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా జిల్లా కలెక్టర్లు ఈ అంశానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా అధికారులతో సమన్వయం చేసుకొని అధికారులు వారంలో మూడు రోజులు గ్రామాల్లో పర్యటించాలని సూచించారు. వచ్చే మూడు నెలలు చాలా కీలకమని ప్రజలకు ఎక్కగా త్రాగునీటి గురించి ఇబ్బంది కలగకుండా నీళ్లు రావడం లేదన్న విమర్శ రాకుండా పనిచేయాలన్నారు. నీటికొరత ఉన్న ప్రాంతాలలో ట్యాంకర్ల ద్వారా త్రాగునీరు సరఫరా చేయడం, చెడిపోయిన బోర్లు, హ్యాండ్ పంప్ లను తక్షణం మరమ్మతులు చేపట్టాలని సూచించారు. వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన



నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తిచేసి ఆ తర్వాత మరో నెలరోజుల్లో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అమర్చి జూన్ చివరినాటికి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి అందుబాటులోకి వస్తే ఉత్తర తెలంగాణ ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయన్నారు. మడికొండ డంపింగ్ యార్డు సమస్యకు వారం రోజుల్లో తాత్కాలిక పరిష్కారం చూపించి ఆ తర్వాత శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవిని స్వయంగా అక్కడ పర్యటించి పరిష్కార మార్గాలను సూచించాలని ఆదేశించారు. వరంగల్, కరీంనగర్ రహదారి ప్రాంతంలో శాశ్వత డంపింగ్ యార్డు కోసం 150 నుంచి 200 ఎకరాల భూమిని సేకరించాలని కలెక్టర్లను ఆదేశించారు. వరంగల్ భద్రకాళి చెరువు పూడికతీత పనులను ఎట్టిపరిస్థితులలోను వర్షాకాలం ప్రారంభమయ్యేలోపు పూర్తిచేయాలన్నారు. వరంగల్ స్మార్ట్ సిటీ పనుల విషయంలో అధికారులు ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు కడియం శ్రీహరి, నాయని రాజేందర్, యశస్విని రెడ్డి, దొంతి మాధవరెడ్డి, నాగరాజు, మురళీనాయక్, రామచంద్ర నాయక్, రేవూరి ప్రకాష్‌రెడ్డి, గండ్ర సత్యనారాయణ, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దానకిశోర్, ఆర్ అండ్ బి సెక్రెటరీ హరిచందన, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ కర్ణన్ తదితరులు పాల్గొన్నారు.

# కేబినెట్‌కు ఎస్సీ వర్గీకరణ గండం

**హైదరాబాద్ :** తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు కాంగ్రెస్ అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఎవరెవరికి బెర్తులు దక్కబోతున్నాయో పేర్లు కూడా ప్రకటిస్తారంటూ ప్రచారం జరుగుతోన్న వేళ క్లైమాక్స్‌లో ట్విస్ట్ రేంజ్‌లో..హస్తం పార్టీలో మాల,మాదిగల పంచాయితీ షురూ అయింది. ఇప్పటికే మాలలకు పలు పదవులు ఇచ్చారని, మళ్లీ వారికే ఇస్తామంటే ఎలా అంటూ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు. తమ వర్గానికి కూడా అవకాశం ఇవ్వాలంటూ ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో పలువురు మాదిగ వర్గం ఎమ్మెల్యేలు అధిష్టానం పెద్దల దగ్గర విన్నవించేందుకు ఢిల్లీకి వెళ్తున్నట్లు టాక్. ఇప్పటికే ఏఐసీసీ చీఫ్ మల్లిఖార్జున ఖర్గే, ఏఐసీసీ అగ్రనేతలు రాహుల్, కేసీ వేణుగోపాల్‌తో పాటు రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్‌కు లేఖ రాశారు కాంగ్రెస్ ఎస్సీ ఎమ్మెల్యేలు. అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, వేముల వీరేశం,మందుల సామేలు, కాలే యాదయ్య లాంటి శాసనసభ్యులు..క్యాబినెట్‌లో మాదిగలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.కాంగ్రెస్‌లో మాల సామాజిక వర్గానికి పదవులు ఎక్కువగా ఇచ్చారనే చర్చ ఉన్ననేపథ్యంలో వారికి ఇంకా ఎన్ని పదవులు ఇస్తారని మాదిగ ఎమ్మెల్యేలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఆ వర్గానికి ఓ మంత్రి పదవి స్పీకర్ పోస్ట్ ఇచ్చారని..ఎస్సీ కోటాలో మూడు లోకసభ సీట్లు ఉంటే రెండు మాలలకే ఇచ్చారని అభ్యంతరం తెలుపుతున్నారు.అంతేకాదు.. లేటెస్ట్‌గా ఎమ్మెల్సీ కోటా ఎమ్మెల్సీల్లోనూ మాల వర్గానికే అవకాశం ఇచ్చారని ..ఈసారి తమకు కచ్చితంగా క్యాబినెట్‌లో చోటు కల్పించాలని కోరుతున్నారట.అయితే చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌కు మంత్రివర్గంలో చోటు కల్పిస్తారన్న ప్రచారం జరుగుతుండటంతోనే మాదిగ ఎమ్మెల్యేలు అలర్ట్ అయినట్లు తెలుస్తోంది. ఒకే కుటుంబంలో రెండు ఎమ్మెల్యే పదవులు, ఒక ఎంపీ పదవి ఇవ్వడమే కాక మళ్లీ మంత్రి పదవి ఇస్తే ప్రజలకు, పార్టీ క్యాడర్‌కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని అంటున్నారట మాదిగ వర్గం ఎమ్మెల్యేలు.అయితే మొన్నటి వరకు మాల, మాదిగల మధ్య వర్గీకరణ గొడవ నడిచింది. ఈ నేపథ్యంలో మాదిగలు లక్ష డప్పులతో నిరసన తెలిపేందుకు ప్లాన్ చేశారు. అంతలోపే మాలల సభలు నిర్వహించారు వివేక్. ఆయనలా సభలు పెట్టడం..మాదిగ వర్గం ప్రజా



ప్రతినిధులకు నచ్చలేదు. అదే టైమ్‌లో కాంగ్రెస్ పార్టీలో మాల వర్సెస్ మాదిగా పంచాయితీ పీక్ లెవల్‌కు చేరింది.ఒకానొక టైమ్‌లో వివేక్ టార్గెట్‌గా పలువురు మాదిగ వర్గానికి చెందిన నేతలు విమర్శల దాడి చేశారు. ఆ తర్వాత తెలంగాణ సర్కార్ ఎస్సీ వర్గీకరణకు ఓకే చెప్పడంతో వివాదం ముగిసిందనుకున్నారు. ఇంతలోనే మంత్రివర్గ విస్తరణ జరగబోతోందన్న ప్రచారంతో పాటు..ఎమ్మెల్యే వివేక్ పేరు మంత్రి పదవి రేసులో తెరమీదకు రావడంతో మాదిగ వర్గం ఎమ్మెల్యేలు గళమెత్తడం చర్చనీయాంశంగా మారింది.ఇక మాల, మాదిగ పంచాయితీ ఇలా ఉంటే..మైనార్టీ కోటా కింద మంత్రివర్గంలో ఓ బెర్త్ కల్పించాలని భావిస్తున్నారట. ఎమ్మెల్సీ అమీర్ అలీ ఖాన్‌కు అవకాశం ఇవ్వాలని అనుకుంటున్నారట. అయితే అమీర్ అలీ ఖాన్‌కు ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్‌తో సఖ్యత లేదని..అమీర్‌కు మంత్రి పదవి ఇస్తామంటే అసద్ అభ్యంతరం తెలుపుతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఎంఐఎంతో గ్యాప్ పెంచుకోవడం ఎందుకని..మైనార్టీ కోటాలో క్యాబినెట్‌లోకి ఇప్పుడు ఎవరినీ తీసుకోవద్దని భావిస్తున్నారట సీఎం రేవంత్.మైనార్టీ కోటాలో అజారుద్దీన్‌తో పాటు నాంపల్లి నేత ఫిరోజ్ ఖాన్ పేర్లు వినిపిస్తున్నా..ఫిరోజ్‌ఖాన్ అంటే కూడా అసద్‌కు పొసగదు. ఇక అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలంటే ఆయనను ఎమ్మెల్సీ చేయాల్సి ఉంటుంది. ఇదంతా అయ్యే పని కాదని..ప్రస్తుతానికి మైనార్టీ కోటా మ్యాటర్ పక్కాకు పెట్టాలని అనుకుంటున్నారట. దాంతో మైనార్టీ వర్గం నేతల నుంచి అసంతృప్తి, అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నట్లు తెలుస్తోంది. ఆల్మోస్ట్ కంప్లీట్ అయిపోయిందనుకున్న క్యాబినెట్ విస్తరణ.. ఈ రెండు వర్గాల అభ్యంతరాలతో మళ్లీ మొదటికి వస్తుందా అనే చర్చ జరుగుతోంది. మైనార్టీ కోటాలో ఎవరినీ తీసుకోకపోయినా..లేక వివేక్‌కు లాస్ట్ మినిట్‌లో మినిస్ట్రీ మిస్ అయినా..అసంతృప్తి తప్పదని అంచనా వేస్తున్నారట. క్యాబినెట్ విస్తరణ ఎపిసోడ్ క్లైమాక్స్‌కు చేరిన వేళ వస్తున్న అభ్యంతరాలను..కాంగ్రెస్ పెద్దలు, అధిష్ఠానం ఎలా సెట్ చేస్తారో చూడాలి మరి.

# అప్పులపై కాంగ్రెస్ అబద్దాల తిప్పలు

**హైదరాబాద్ :** అప్పులపై కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేయడానికి ఎన్ని తిప్పలు పడుతున్నా పటాపంచలువుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. అప్పులపై కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం పార్లమెంటు సాక్షిగా బయటపడిందని తెలిపారు. రాష్ట్ర అప్పులు మొత్తం రూ. 4 లక్షల 42 వేల కోట్లు అని పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం దాన్ని రెండింతలు చేసి రూ 8 లక్షల కోట్లు అప్పులు చేశామని దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు.శుక్రవారం నాడు సహచర ఎమ్మెల్సీలతో కలిసి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శాసన మండలి ఆవరణలో విలేకరులతో మాట్లాడారు.అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... ఇప్పటికైనా నిజాలు చెప్పాలని సూచించారు. అబద్దాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని, లేదంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. 15 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన భారీ అప్పులపై ప్రజల దృష్టిని మళ్లించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ నాటకాలకు తెరలేపారని మండిపడ్డారు.కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని స్వయంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్



కుమార్ రెడ్డి శాసన సభలో చెప్పారని, మరి ఆ ప్రాజెక్టులను వినియోగించుకొని సాగుకు నీళ్లు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పంటలు ఎండిపోతున్నా కూడా పంతానికి పోయి రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం కన్నీళ్లు మిగిలిస్తున్నదని విమర్శించారు. నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం కాదా ? అని నిలదీశారు.ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం జరుగుతుందని, మహాకుంభమేళ తరహాలో జరగబోయే రజతోత్సవ సభలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనాలని ఎమ్మెల్సీ కవిత పిలుపునిచ్చారు. తెలంగాణ చరిత్రలో బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవం చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. ఇక శాసన మండలిలో ప్రజల గొంతుకగా బీఆర్ఎస్ వ్యవహరించిందని, సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని వివరించారు. అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని, ప్రజలు, రైతులు, మహిళలు వంటి అన్ని సమస్యలపై గళమెత్తామని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై ప్రతీ రోజూ వినూత్న రీతిలో నిరసనలు తెలియజేశామని, కేసీఆర్ పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని గుర్తు చేశారు. ఫీజు రియింబర్స్ మెంట్ పై మేము చేసిన పోరాటానికి దిగొచ్చిందని, ఎప్పటికప్పుడు ఫీజు రియింబర్స్ మెంట్ నిధులను విడుదల చేస్తామని మండలి సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించారని, ఈ ప్రకటన అమలయ్యే వరకు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ఈ సమావేశాలు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతాయని, ఈ సమావేశాల్లో బీసీ రిజర్వేషన్ల బిల్లులు, ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం పొందాయని, ఆ బిల్లులు రావడానికి బీఆర్ఎస్ పార్టీ కృషి ఫలితం ఎంతో ఉందని వివరించారు.

## ఆ ప్రాజెక్ట్‌కు జాతీయ హెూదా కల్పించలేం..

-మొదటిపేజీ తరువాయి

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయ ప్రాజెక్టు విషయంపై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రశ్న అడిగారు. ఈ ప్రశ్నకు జలశక్తి శాఖ సహాయ మంత్రి రాజ్ భూషణ్ చౌదరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.

## అత్యంత శక్తిమంతుల జాబితాలో సీఎం రేవంత్ రెడ్డి

-మొదటిపేజీ తరువాయి

శక్తిమంతులైె వంద మంది జాబితాలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మొదటి 10 స్థానాల్లో ఉన్నారు.

**విధానపరమైన నిర్ణయాలతో...**

రైతు కుటుంబాలకు రూ. 21 వేల కోట్ల రుణ మాఫీ చేయడం, క్వింటాల్ ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వడం, మహిళా స్వయం సహాయక సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు, పెట్రోల్ బంక్‌లు, ప్రీమియం రిటైల్ స్టోర్ల వంటి వ్యాపార అవకాశాలను కల్పించడం, యువతను నిపుణులుగా తీర్చిదిద్దే యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు, ట్రాఫిక్ పోలీస్ విభాగంలో ట్రాన్స్‌జెండర్‌ల నియామకం వంటి అనేక విధానపరమైన వినూత్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజాదరణ పెరగడానికి కారణమయ్యాయి. నియోజకవర్గాల పునర్విభజనపై చెన్నై సదస్సులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తం చేసిన దృఢమైన అభిప్రాయాలు కూడా ఆయనకు జాతీయ స్థాయిలో ప్రాధాన్యం దక్కేలా చేశాయి. పారదర్శకమైన పాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధికి కట్టుబడినందునే లిద ఇండియన్ ఎక్స్‌ప్రెస్ అత్యంత శక్తిమంతుల జాబితా–2025లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గుర్తింపు లభించిందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్ అన్నారు. ఈ గుర్తింపుతో దేశ, తెలంగాణ ప్రజల పట్ల ముఖ్యమంత్రి గారి బాధ్యతను మరింత పెంచిందని ఆయన పేర్కొన్నారు. భారతీయ శక్తిమంతులైన జాబితాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చోటు లభించడం భారత రాజకీయాల్లో కీలక మార్పునకు సంకేతమని పలువురు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ నేతలు ఇప్పుడు జాతీయ విధానాల రూపకల్పనలో మరింత ప్రభావం చూపుతున్నారనడానికి ఇదే నిదర్శమని వారు పేర్కొన్నారు.

## పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'



**హైదరాబాద్:** పదేండ్ల కేసీఆర్ పాలనలో సౌభాగ్యనంగరంగా ఉన్న హైదరాబాద్ 15 నెలల అసమర్థ కాంగ్రెస్ ఏలుబడిలో అభాగ్యనగరంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో నగరంలో ఇండ్ల కొనుగోళ్లు తగ్గాయని విమర్శించారు. అమ్మకాలు జరగకపోవడంతో రియల్టర్లు ఆందోళనలో ఉన్నారని చెప్పారు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందన్నారు. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోవాలని, అబద్ధాలు చెప్పడం కాదు అభివృద్ధి చేయడం నేర్చుకోవాలని కాంగ్రెస్ పాలకులకు చురకలంటించారు. 'పదేళ్ల కేసీఆర్ పాలనలో సౌ'భాగ్యనగరం'.. 15 నెలల అసమర్థ కాంగ్రెస్ పాలనలో అ'భాగ్యనగరం'. హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో తగ్గిన ఇండ్ల కొనుగోళు.. పేదల ఇండ్ల పైకి బుల్డోజర్లు, పెద్దల ఆస్తులతో సెటిల్మెంట్లు. రియల్ ధమాల్.. ఇన్ఫ్రా సజీవ సమాధి. మూసీ, హైడ్రా పేరుతో మూటలు కడుతున్న కాంగ్రెస్ గద్దలు. అమ్మకాలు జరగక ఆందోళనలో రియల్టర్లు. అన్నదాతలే కాదు అమాయక రియల్ వ్యాపారులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి. హైదరాబాద్‌లో గత త్రైమాసికంలో 49 శాతం తగ్గిన ఇళ్ల విక్రయాలు. ఆఫీస్ లీజింగ్ కూడా అధఃపాతాళానికి. 2025 జనవరి–మార్చి మధ్య 41 శాతం తగ్గుదల. కాంగ్రెస్ సర్కార్ దూరదృష్టి లేని, అసమర్థ విధానాలే ఈ పతనానికి కారణం. కూల్చడం కాదు కట్టడం నేర్చుకోండి. అబద్ధాలు చెప్పడం కాదు.. అభివృద్ధి చేయడం నేర్చుకోండి.' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు.

## 90 శాతం వడ్డీ మాఫీ...

## ఆస్తి పన్ను బంపర్ ఆఫర్..

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో ఆస్తిపన్ను బకాయిల వడ్డీని 90శాతం మాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం వన్ టైమ్ సెటిల్మెంట్ స్కీమ్ (ఓటీఎస్)ను అమల్లోకి తెచ్చింది. 2024–25 ఆర్థిక సంవత్సరం వరకు మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలన్నీటిని ఒకేసారి చెల్లించిన వారికి 90 శాతం వడ్డీని మాఫీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఆస్తి పన్ను బకాయిలను వడ్డీతో సహా చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఏడాది ఆస్తిపన్నుల్లో 90 శాతం వడ్డీ మాఫీని వర్తింపజేస్తూ మిగిలిన పన్నులను వసూలు చేయాలని సూచించింది.2024–25 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరడంతో మున్సిపల్ అధికారులు ఆస్తిపన్ను వసూలుకై ప్రత్యేక చర్యలు చేపట్టారు. పన్ను బకాయి దారులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు రెడ్ నోటీసులు జారీ చేసి, ఆస్తిపన్ను వసూలు చేస్తున్నారు.రెడ్ నోటీసులు జారీ చేసినా స్పందించని బకాయిదారుల ఆస్తులు సీజ్ చేసి మున్సిపల్ పరంగా సేవలను నిలిపివేస్తున్నారు. నల్లా కనెక్షన్లు తొలగిస్తున్నారు. ఇప్పటికే కరీంనగర్లో ఓ థియేటర్, పార్క్, పలు షాపులు, ఇళ్లను సీజ్ చేశారు.సెలవు రోజుల్లో సైతం పన్నువసూళ్ళపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. బకాయి వసూళ్ళకు హైదరాబాద్ తరహాలో వడ్డీ మాఫీ పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.దీంతో ప్రభుత్వం వడ్డీ మాఫీ పథకాన్ని గ్రేటర్ హైదరాబాద్ తరహాలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు వర్తింపజేసింది. ఈ పథకాన్ని మార్చి మొదటి వారంలో ప్రకటిస్తే ఇప్పటి వరకు చాలా మేరకు వడ్డీ మాపీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని పన్నులు చెల్లించేవారు. నెలాఖరులోగా ఆర్థిక సంవత్సరం ముగియనుండగా ఐదు రోజుల గడువుతోనే ఈ వడ్డీ మాఫీ పథకాన్ని అమల్లోకి తేవడంతో ప్రజల నుంచి ఆశించిన మేరకు స్పందన రాకపోవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు నగర పాలక సంస్థలతోపాటు 12 మున్సిపాలిటీలు ఉన్నాయి. జమ్మికుంట, హుజూరాబాద్ రెండు మున్సిపాలిటీల్లో మినహా ఎక్కడా ఆస్తి పన్ను పూర్తి స్థాయిలో వసూలు కాలేదు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతోపాటు చాలా ఏళ్ళ నుంచి బకాయిపడ్డ వారు ఉన్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు వరకు 52 కోట్ల రూపాయల ఆస్తిపన్నులు వసూలు కావాల్సి ఉంది.కానీ ఇప్పటివరకు కేవలం 65 శాతం సుమారు 34 కోట్ల రూపాయల మేర ఆస్తి పన్నులు వసూలయ్యాయి. మిగిలిన 18 కోట్లలో బకాయిలే ఎక్కువగా ఉండడంతో 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తేవడంతో బల్దియా ఆదాయం ఐదు కోట్ల నుంచి ఎనిమిది కోట్ల మేరకు తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.ఇప్పటి వరకు వడ్డీతో కలిపి ఆస్తిపన్నులు చెల్లించిన ఇంటి యజమానులకు వచ్చే ఆర్థిక సంవత్సరంలో వడ్డీలోని 30 శాతం ఆస్తిపన్ను చెల్లించినట్లుగా జమ చేయాల్సి ఉండడంతో మరో కోటి రూపాయల మేరకు ఆదాయం తగ్గవచ్చని భావిస్తున్నారు. బకాయిలపై వడ్డీ మాఫీ పథకంతో ఎక్కువగా లబ్ది పొందేది.నగరపాలక సంస్థ పరిధిలోని ప్రజలేనని, మిగిలిన మున్సిపాలిటీల్లో అంతగా ప్రభావం ఉండదని చెబుతున్నారు.కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంకా 38,654 మంది తమ ఆస్తిపన్నులను చెల్లించాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం 90 శాతం వడ్డీ మాఫీ పథకాన్ని అమలులోకి తెచ్చినందున వెంటనే ఆస్తిపన్ను బకాయిలను ఏకమొత్తంలో చెల్లించి వడ్డీ భారాన్ని తగ్గించుకోవాలని కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సంపాదకీయం

# అమెరికాలో మకార్తీ భూతం మళ్లీనా?

గతం గుర్తుకు రాని మనిషీ ఉండడు, సమాజమూ ఉండదు. వర్తమానంలోని బాధలను గతంలోని కష్టాలతో పోల్చి చూసుకోవటం నిరంతరం సాగుతూనే ఉంటుంది. మూడో ప్రపంచ యుద్ధం వస్తుందనే భయం రెండో ప్రపంచ యుద్ధంనాటి బీభత్సాన్నీ విధ్వంసాన్నీ ఎంతో కొంత తెలుసుకునేలా ప్రేరేపిస్తుంది. ప్రభుత్వాలు భావప్రకటనా స్వేచ్ఛనూ, అసమ్మతినీ అణచివేస్తున్న ప్రతి సందర్భంలోనూ బాధితులు గతంలో తమలాంటి వారినీ అప్పటి ప్రభుత్వాల దాష్టీకాలనూ గుర్తుకు తెచ్చుకోకమానరు. అందుకోసం చరిత్రను తవ్వకుండా ఉండనూ లేరు. అసమ్మతిని సహించలేని ధోరణి హద్దులు దాటినప్పుడు బాధితులతో పాటు ఆలోచనాపరులు కూడా గతంలోని దారుణాలపై దృష్టి సారించకుండా ఉండలేరు. అమెరికాలో ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు అలాంటి అవసరాన్ని కలిగిస్తున్నాయనే చెప్పుకోవాలి. విద్యాసంస్థలను రాడికల్ వామపక్షవాదుల ప్రభావం నుంచి రక్షించుకోవాల్సిన అవసరం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి ఎన్నికల్లో గెలిచిన తర్వాత చాలా కటువుగా, మొరటుగా చెప్పారు. 'మార్క్సిస్ట్, మేనియాక్స్, లూనటిక్స్'లు విద్యా సంస్థలను శాసిస్తున్నారనీ విమర్శించారు. దీన్ని చూస్తూ ఊరుకుంటున్న ఉన్నతాధికారులను ఉద్యోగాల నుంచి తొలగిస్తాననీ ప్రకటించారు. చెప్పినట్లుగానే ఫెడరల్ విద్యాశాఖను రద్దు చేస్తున్నట్లు ఉత్తర్వులనూ జారీచేశారు. విద్యాసంస్థలకే పరిమితం కాకుండా ఇతర అంశాలపై తాను వరుసగా జారీచేస్తున్న ఉత్తర్వులను నిలిపివేస్తున్న న్యాయమూర్తులను కూడా 'రాడికల్ లెఫ్ట్ లూనటిక్స్'గానే విమర్శిస్తున్నారు. తన ఉత్తర్వులను కోర్టుల్లో సవాల్ చేస్తున్న న్యాయవాదులనూ, న్యాయవాద సంస్థలనూ కట్టడిచేయటానికి చర్యలు తీసుకోవాలనీ అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలకు ఫెడరల్ నిధులు వెళ్లకుండా నొక్కిపట్టి వాటిని దారికి తెచ్చుకునేందుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. 400 మిలియన్ డాలర్ల నిధులను ఫెడరల్ ప్రభుత్వం నుంచి పొందటానికి ట్రంప్ ప్రభుత్వానికి నచ్చే విధంగా విధానాలను మార్చుకునేందుకు కొలంబియా విశ్వవిద్యాలయం అంగీకరించింది. ఎంతో చరిత్ర ఉండి, మహామహులను అందించిన విశ్వవిద్యాలయానికే ఈ పరిస్థితి వచ్చిందంటే మిగతా వాటి పరిస్థితి ఎట్లా ఉంటుందో ఊహించుకోవచ్చు. పాలస్తీనా ప్రజలకు సంఘీభావం తెలుపుతూ ఆందోళనలు చేయటం, ప్రదర్శనలు నిర్వహించటం గడిచిన రెండేళ్లుగా అమెరికా విశ్వవిద్యాలయాల్లో బాగా జరిగింది. దీన్ని హమాస్ సంస్థకు మద్దతు పలకటంగా భావించి ఆందోళనలో పాల్గొన్న విద్యార్థుల వీసాలను రద్దుచేసి స్వదేశాలకు పంపటమూ మొదలైంది. కొలంబియా యూనివర్సిటీ పీహెచ్‌డీ విద్యార్థి రంజనీ శ్రీనివాసన్ అలాగే భారత్‌కు రావాల్సి వచ్చింది. జార్జిటౌన్ యూనివర్సిటీకి చెందిన పోస్ట్ డాక్టరల్ విద్యార్థి బాదర్ ఖాన్ సూరిని కూడా అలాంటి ఆరోపణలతోనే దేశం నుంచి పంపించి వేయటానికి రంగం సిద్ధమైంది. ఇక అనేక ప్రముఖ విద్యాలయాల్లో విద్యార్థులపై నిఘాలు పెరుగుతున్నాయి. విద్యార్థుల సామాజిక ఖాతాలను తనిఖీ చేయటమూ మొదలైంది. అలా తనిఖీ చేసేందుకు కొత్త నిబంధనలు తీసుకురావటానికి ట్రంప్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్న వార్తలూ వస్తున్నాయి. సామాజిక సమస్యలపై స్పందించే వారందరూ ఏదో విధమైన సిద్ధాంతాలను విశ్వసించేవారే అయివుంటారు. వారందరినీ లెఫ్ట్ లూనటిక్స్‌గా భావిస్తే విశ్వవిద్యాలయాల్లో అల్లకల్లోలం తలెత్తుంది. భావ వైవిధ్యాన్ని ప్రదర్శించలేని స్థాయికి విశ్వవిద్యాలయాలు దిగజారిపోతే సామాజిక జ్ఞానమే స్తంభించిపోతుంది. అమెరికా విశ్వవిద్యాలయాలకు ఉన్న బలమే భావ వైవిధ్యత. అందుకే అక్కడ జరిగే పరిశోధనలకు అంత గుర్తింపు ఉంటుంది. భారతీయ భాషలు, కులాలు, మతాలు, నగరాలు, ప్రాంతీయ సంస్కృతులు, స్థానిక రాజకీయాలు, ఆర్థిక పరిస్థితులపై అమెరికా విశ్వవిద్యాలయాల్లో ఎన్నో లోతైన పరిశోధనలు జరిగాయి. వాటిపై భిన్నాభిప్రాయాలు ఉండొచ్చు. కానీ వాటిని పక్కనపెడితే ఏర్పడే జ్ఞానశూన్యత చాలా అసాధారణంగా ఉంటుంది. అందుకే అక్కడ భావప్రకటనలపై కట్టడులు పెడితే జరిగే నష్టం భారత్‌తో పాటు చాలా దేశాలపై ఉంటుంది. రిపబ్లికన్ పార్టీకి ఆధునిక భావాలు అంతగా పట్టవు. మతభావాలపై మక్కువ ఎక్కువ. క్రైస్తవ వాదుల ప్రభావం అధికం. అబార్షన్లను వ్యతిరేకిస్తుంది. ట్రాన్స్‌జెండర్లకు సమానత్వాన్ని నిరాకరిస్తుంది. పర్యావరణ విధ్వంసం నిజం కాదంటుంది. సమానత్వ భావనను చులకన చేస్తుంది. ఇంత చరిత్ర ఉండబట్టే వామపక్ష భావాల పొడ ఏ మాత్రం గిట్టదు. వాటి పట్ల శత్రుత్వధోరణితో వ్యవహరించటం కొత్తకాదు. ఆ ధోరణి అమెరికన్ చరిత్రలో భయానక పరిణామాలకు కారణమైంది. 1940, 50ల్లో ఆ పార్టీకి చెందిన సెనటర్ జోసెఫ్ రేమండ్ మకార్తీ.. వేలమంది ప్రజలను కమ్యూనిస్టులనే ముద్రవేసి వేధించారు. ప్రభుత్వ వ్యవహారాల సెనెట్ కమిటీకి, దర్యాప్తు ఉపసంఘానికీ అధ్యక్షత వహించి విచారణల పేరుతో భయాన్ని, బీభత్సాన్ని సృష్టించారు. హాలివుడ్ దర్శకులు, నటుల నుంచి మొదలుకుని ఉపాధ్యాయులు, అధ్యాపకులు, కార్మికులు, సైనిక అధికారులు, ఉన్నతోద్యోగులు, శాస్త్రవేత్తలు, కళాకారులు, సాహిత్యవేత్తలు మకార్తీ ఆరోపణలనూ, విచారణలనూ ఎదుర్కోవాల్సి వచ్చింది. మకార్తీ చర్యలను విశ్లేషిస్తూ ఎన్నో రచనలు వచ్చాయి. అమెరికా చరిత్రను వాస్తవిక దృక్పథంతో రాసే వారెవరూ మకార్తీయిజాన్ని విస్మరించలేకపోయారు. మకార్తీ రెండుసార్లే (1946, 1952) సెనట్‌కు ఎన్నికయ్యారు. విదేశీ వ్యవహారాల శాఖలోకి 57 మంది కమ్యూనిస్టులు చొరబడ్డారని 1950లో ప్రకటించి సంచలనం సృష్టించారు. 'మన ప్రభుత్వంలో కమ్యూనిస్టుల గురించి చర్చించుకునేటప్పుడు ఒక విషయాన్ని గుర్తుంచుకోవాలి. మనదగ్గరున్న కొత్త ఆయుధానికి సంబంధించిన బ్లూప్రింట్‌ను దొంగిలించటానికి డబ్బుని తీసుకునే గూఢచారులతో మాత్రమే మనం వ్యవహరించటం లేదు. మన విధానాన్ని తీర్చిదిద్దటానికీ మార్గదర్శనం చేయటానికీ ఉద్దేశించిన దుర్మార్గపు కార్యకలాపాలతో మనం వ్యవహరిస్తున్నాం' అని ప్రకటించారు. ప్రభుత్వంలో చొరబడిన కమ్యూనిస్టులు అమెరికా విధానాలను ప్రభావితం చేసే స్థాయికి చేరారన్నదే ఆ ప్రకటన అంతరార్థం. అంతటితో ఆగలేదు. అమెరికా గూఢచర్య సంస్థ సీఐఏలో కూడా కమ్యూనిస్టులు ఉన్నారని ఆరోపించారు. ఇతర విభాగాల్లోనూ కమ్యూనిస్టులు తిష్టవేశారని విమర్శించారు. రెండోసారి సెనటర్‌గా ఎన్నికైన తర్వాత ఆరోపణలను మరింత ఉధృతం చేశారు. ప్రభుత్వ కార్యకలాపాల సెనట్ కమిటీ ఛైర్మన్‌గా ఎన్నికకావటంతో విపరీత అధికారాలు వచ్చిపడ్డాయి. దానికితోడు శాశ్వతంగా ఉండే సెనట్ దర్యాప్తు కమిటీ నేతృత్వమూ దక్కింది. ఏళ్లపాటు మకార్తీ మాటకీ చేతకీ అడ్డూఅదుపూ లేకుండా పోయింది. వామపక్షవాదులుగా ముద్రలువేసిన వారిపై 36 రోజులపాటు జరిపిన విచారణ టెలివిజన్‌లో ప్రసారం చేయటం అప్పట్లో సృష్టించిన సంచలనం అంతాఇంతా కాదు. న్యూజెర్సీలోని 'ఆర్మీ సిగ్నల్ కాప్స్ ఇంజనీరింగ్ లేబరటరీస్' గూఢచర్యం ఆరోపణలపై జరిపిన విచారణ కూడా టెలివిజన్‌లో ప్రసారమైంది. ఉద్యోగుల విధేయతను పరిశీలించటానికి అప్పట్లో 'లాయల్టీ సెక్యూరిటీ స్క్రీనింగ్ బోర్డు' అనేది ఒకటి ఉండేది. ఆ బోర్డు వేసిన ప్రశ్నలకు జవాబుచెప్పటానికి నిరాకరించిన ఒక డెంటిస్ట్‌ను సైనిక విభాగం నియమించిదంటూ మకార్తీ ఆరోపణ చేశారు. దీంతో ఆగకుండా ఆర్మీ న్యాయవాదిగా వ్యవహరించే జోసెఫ్ వెల్చ్ కమ్యూనిస్టు ప్రజాసంఘం సభ్యుడైన వ్యక్తిని ఉద్యోగంలో పెట్టుకున్నారని ఆరోపించారు. అప్పటికే ఎన్నో ఆరోపణలను చేసి ఒకటిరెండు తప్ప వేటినీ నిరూపించలేని పరిస్థితి ఏర్పడింది. టెలివిజన్ ప్రసారాలతో క్రమేపీ ప్రచార ఆర్భాటమూ, ఆరోపణల డొల్లతనం కనపడడమూ మొదలైంది. 'మీకు సభ్యత అంటూ లేదా సర్? దాన్ని పూర్తిగా వదిలేశారా?' అంటూ వెల్చ్ ఎదురుదాడి చేయటంతో ప్రజలకు కూడా మకార్తీపై విముఖత మొదలైంది. జర్నలిస్టు ఎడ్వర్డ్ ఆర్.మరో తన 'సీ ఇట్ నౌ' కార్యక్రమంలో మకార్తీ వైపరీత్యాన్ని చీల్చిచెండాడారు. దారుణాలన్నీ జరిగిపోయిన తర్వాత, జీవితాలన్నీ నాశనమయ్యాక సెనట్ కూడా మకార్తీని తప్పుపట్టి అభిశంసించింది. 'మెనీ ఆర్ ద క్రైమ్' పేరుతో ఎలన్ ష్రెకర్ ప్రచురించిన పుస్తకంలో మకార్తీయిజం గురించి చాలా విషయాలను ప్రస్తావించారు. మకార్తీయిజం చెలరేగిన కాలంలో రాజకీయ అణచివేత అమెరికన్ చరిత్రలోనే అసాధారణమైందనీ అంతకాలంపాటు అలాంటి దారుణాలు ఎప్పుడూ జరగలేదనీ పేర్కొన్నారు. మకార్తీయిజాన్ని ఒక వ్యక్తికి సంబంధించింది కాకుండా చర్యల

# భాషపై స్వీయనియంత్రణ తప్పనిసరి!



పీవీ ప్రధానిగా బాధ్యతలు నిర్వహిస్తునప్పుడు 'మీరు ఏదైనా కీలక నిర్ణయం తీసుకోవాల్సి వచ్చినప్పుడు ఎలా ఆలోచిస్తారు' అని ఒక విలేకరి ప్రశ్నించగా 'నేను ఏదైనా నిర్ణయం తీసుకునేముందు కాళోజీ స్పందన ఏ రకంగా ఉంటుందోనని కొద్దిసేపు మననం చేసుకుంటాను' అని బదులిచ్చారు. బహుముఖ ప్రజ్ఞాశాలి, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి ప్రభుత్వాధినేతగా కూర్చున్న పీవీ పక్కా కాంగ్రెస్ వ్యక్తి. అయినా, పీవీపై ఉన్న ప్రభావం అది. ఒక రకంగా చెప్పాలంటే తెలంగాణ అంతటి చైతన్యవంతమైన సమాజం బహు శా భారతదేశంలోనే లేదు. అందుకే, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం మొదలు కమ్యూనిస్టు, విప్లవ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమాల్లో తెలంగాణ ప్రజల సాహిత్య, సాంస్కృతిక పరిణతి, అదే సమయంలో ఉదారవాద, మానవీయ, ప్రజాస్వామిక లక్షణాలు కనబడుతాయి. తెలంగాణ తొలి దశ ఉద్యమంలో జరిగిన పొరపాట్లను ఆత్మవిమర్శ చేసుకున్న సమాజం, మలిదశ ఉద్యమంలో మరింత పరిణతిని ప్రదర్శించడమే కాకుండా, తన మిలిటెంట్ స్వభావాన్ని రాజ్యాంగ పరిధిలోనే కొనసాగించింది. అందుకే, ఉద్యమ సమయంలో భాషాపరంగా నినాదాలు, పాటలు ఆంధ్రా ప్రజల నాలుకలపై కూడా నాట్యమాడాయి. తెలంగాణ ఏర్పాటు అనివార్యతను సృష్టించడంలో కేసీఆర్, జేఏసీ, యావత్ తెలంగాణ సమాజం విజయవంతమైంది. కాబట్టే తెలంగాణ స్వప్నం సాకారమైంది. దక్కన్ పీఠభూమి, బంగారు తునక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం సహజంగానే తనకున్న భౌగోళిక అనుకూలతలను అందిపుచ్చుకొని సమర్థవంతమైన నాయకత్వంలో శరవేగంగా అభివృద్ధి దిశగా పయనించింది. అభివృద్ధి, సంక్షేమాలను సమన్వయ పరచుకొని సాగు, తాగు నీరు, కరెంటు, రోడ్లు, ఐటీ, పారిశ్రామిక తదితర రంగాలన్నింటిలోనూ ఆశించినంత మేర ప్రజ లు సంతృప్తి చెందేటట్లుగా పునర్నిర్మాణం చేసుకున్నది. ఉద్యమ సమయంలో ప్రజలను ఉత్తేజపరచడానికి ప్రజలకు చేరేవిధంగా ప్రసంగాలు, మాటలు, పాటలు గ్రామీణ జీవన శైలిని, యాసను పల్లె పదాలను సంతరించుకున్నయి తప్ప బూతును దరి చేరనీయ లేదు. ఆంధ్ర నాయకత్వం తెలంగాణ ఉద్యమాన్ని నీరుగార్చడానికి, కేసీఆర్ వ్యక్తిగత జీవితాన్ని బహిరంగంగా దిగజార్చడానికి కుయుక్తులతో, కృత్రిమ కవిత్వంతో, అసంబద్ధ కల్పనలతో, అవాస్తవ కథనాలతో ప్రయత్నం చేసినా కేసీఆర్ లక్ష్యపెట్టలేదు. అంతేకాదు, వాళ్లు ప్రవర్తించిన విధంగా ఆంధ్ర నాయకుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూడలేదు. ఉమ్మడి ఏపీ కాలంలోనూ, తెలంగాణ ఆవిర్భవించిన అనంతరం సుమారు దశాబ్ద కాలం పాటు తెలంగాణలో ఏపీ రాష్ట్రం విడిపోయిన ఐదేండ్ల వరకు ఆయా రాష్ట్రాలలో రాజకీయ పరిస్థితులు కొంతవరకు హుందాగా ఉండేవి. ఆంధ్రప్రదేశ్‌లో రాజకీయ పార్టీల మధ్య పరస్పర నిందారోపణలు వ్యక్తిగత స్థాయికి దిగజారి కుటుంబంలోని మహిళల వరకు వెళ్లడం జుగుప్సాకర సంఘటనలుగా చెప్పవచ్చు. ఒక దశలో కొంతమంది రాజకీయ నాయకుల మాటల్లోని బూతులు మూడో తరగతి సినిమాల స్థాయి కంటే దిగజారాయి. హైదరాబాద్ ఏకైక ముఖ్యమంత్రిగా సేవలందించిన బహుముఖ ప్రజ్ఞాశాలి, వాగ్వైభవ సంపన్నులు స్వర్గీయ బూర్గుల రామకృష్ణారావు అసెంబ్లీలో చూపించిన వ్యవహారదక్షత నేటి తరానికి పాఠ్యాంశాల వంటివి. అవసరమైనప్పుడు సభలో ఆయన ప్రత్యర్థులను తన సునిశితమైన మాటలతో చీల్చి చెండాడేవారు కానీ, ఆ ప్రయత్నంలో ఎదుటివారు ఆవగింజంతైనా నొచ్చుకునేవారు కాదు. కారణం తన ప్రసంగంలో వ్యవహార సంబంధమైన వ్యాఖ్యలే కానీ, వ్యక్తిగత విషయాలను స్పృశించని హుందాతనం వారిది. దురదృష్టవశాత్తు గత రెండున్నరేండ్ల కాలం నుంచి తెలంగాణలో రాజకీయ విలువలు క్షీణించాయి. పరస్పర వ్యక్తిగత దూషణలతో హుందాతనం కోల్పోతున్న వైనం ప్రజలను అసహనానికి గురిచేస్తున్నది. పార్టీ వేదికల మీదనే కాకుండా దిగజారిన భాషా ప్రయోగం సర్వవ్యాపితమై కూర్చున్నది. పాలకులు.. ప్రతిపక్షాలు, ప్రజల నుంచి వచ్చే విమర్శలకు సంయమనంతో స్పందించాలి. వ్యక్తిగత దాడులు చేయకుండా, సైద్ధాంతికపరమైన చర్చలు ఆరోగ్యకరమైన వాతావరణంలో నిర్మాణాత్మకంగా సాగాలి. అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష నాయకులు ఆవేశపూరిత, నిందాపూర్వక ఉపన్యాసాల కంటే వాస్తవిక దృష్టితో ఈ ప్రజా సమస్యలను విశ్లేషించి, పరిష్కార మార్గాలను సూచించే విధంగా మాట్లాడాలి. అటువంటివారినే సమర్థవంతమైన నాయకులుగా, పరిపాలనాదక్షులుగా, ప్రజాప్రతి నిధులుగా తెలంగాణ సమాజం చిరస్థాయిగా గుర్తుంచుకుంటుంది. తెలుగు, హిందీ, ఇంగ్లీషు, కన్నడ, మరాఠీ, పర్షి యా, సంస్కృతం వంటి భాషల్లో ప్రావీణ్యం ఉన్న బూర్గుల, పీవీలతో పాటు జలగం వెంగళరావు, తరిమెల నాగిరెడ్డి, ఓంకార్, ఈశ్వరీబాయి, సూదిని జైపాల్ రెడ్డి, అయ్యదేవర కాళేశ్వరరావు, రోశయ్య లాంటివారిని ఆదర్శంగా తీసుకోవాలి. ఇటువంటి వక్తలతో కూడిన అసెంబ్లీలో సమావేశాలు, ప్రసంగాలు జ్ఞానబోధనలుగా సాగేవి. హాస్యోక్తులతో, పరస్పర వ్యంగ్యోక్తులతో ప్రజా సమస్యల మీద అర్థవంతమైన చర్చలు జరిగేవి. కాగా, దురదృష్టవశాత్తు ప్రస్తుతం అధికారపక్ష నాయకులు రాష్ట్ర ప్రభుత్వాధినేత తరచుగా ప్రయోగిస్తున్న భాష ఆక్షేపణీయమని సర్వత్రా చర్చించుకుంటున్నారు. ప్రతిపక్షాలు నిగ్రహం కోల్పోయి, నిస్పృహతో అప్పుడప్పుడు సంయమన రేఖను దాటినప్పటికీ ప్రభుత్వం, ప్రభుత్వాధినేతలు బాధ్యతగా వ్యవహరి స్తేనే ప్రజలు హర్షిస్తారు. ఎన్నికల సమయంలో, కార్యకర్తల్లో జోష్ నింపడానికి కొన్ని మాటలు తూలినప్పటికీ ప్రజలు పట్టించుకోకపోవచ్చు, కానీ, ఎన్నికలు పూర్తయి అధికారపీఠం ఎక్కి ఏడాదిన్నర దాటిన తర్వాత కూడా భాష మెరుగుపడకపోవడం గర్హణీ యం. భాషా ప్రయోగం లాగులు, తొండలు, పేగులు, తోడ్కలు మీదుగా నడిబజారులో బట్టలిప్పడం వరకు రావడం అవాంఛనీయం మాత్రమే కాదు, ఆత్మవిమర్శ చేసుకోవలసిన సందర్భం. ఇప్పటికైనా ఆత్మవిమర్శ చేసుకొని సాటి రాజకీయ నాయకులపై స్వీయ నియంత్రణ పాటిస్తూ హుందాగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్నది. లేనిపక్షంలో భవిష్యత్తు తరాల దృష్టిలో దోషులుగా మిగిలిపోవడమే కాకుండా, చైతన్యవంతులైన తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుంది. అసెంబ్లీ.. కృష్ణదేవరాయల భువన విజయం, కుతుబ్‌షాహీల అజరామరంల వలె కాకపోయినా, బసవపురాణం నుంచి మహాప్రస్థానం వరకు, క్యాపిటలిజం నుంచి సోషలిజం వరకు చదువుకున్న గతకాలపు పార్లమెంటేరీయన్ల వారసత్వాన్ని కొనసాగించాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారు.

# నైతిక పతనంలో న్యూస్ ఛానల్స్

ఇతరుల జవాబుదారీతనాన్ని డిమాండ్ చేసే జర్నలిస్టులు తమ వృత్తిధర్మ నిర్వహణ విషయమై చిత్తశుద్ధితో ఆత్మ పరిశీలన చేసుకోవడం అరుదు అని పలువురు తరచు విమర్శిస్తుంటారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి గృహంలో పెద్ద ఎత్తున నోట్ల కట్టలు లభించడంపై న్యూస్ టీవీ ఛానెల్స్ ఆగ్రహావేశాలు వ్యక్తం చేశాయి. అది సహేతుకమే. న్యాయమూర్తుల ప్రవర్తనలోని మంచి చెడులను నిర్ణయించేదెవరు? అని న్యూస్ యాంకర్లు తీక్షణంగా ప్రశ్నించారు. ఇది జరిగిన 24 గంటల అనంతరం సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ ఆత్మహత్యకేసులో తమ దర్యాప్తును ముగించినట్టు సీబీఐ ఒక నివేదికను కోర్టుకు నివేదించింది. సుశాంత్ మరణానికి ఆత్మహత్యే కారణమని, ఆ ఘటనకు ఇతర అసహజ కారణాలు ఏవీ లేవని సీబీఐ స్పష్టం చేసింది. ఈ దర్యాప్తు నివేదికపై మీడియాలో ఎటువంటి గగ్గోలు లేదు. చర్చలేవీ జరగలేదు సుశాంత్ మరణానికి దారితీసిన కారణాలు నిజంగా ఏమిటనేవి తెలుసుకోవాలని ప్రజలు అభిలషిస్తున్నారు. సుశాంత్ స్నేహితురాలు రియా చక్రవర్తి శీల హననానికి పాల్పడినవారు 'నేను తప్పు చేశాను' అని ఒప్పుకున్నారా లేదా అనే విషయాన్ని కూడా ప్రజలు తెలుసుకోవలసి ఉన్నది. అయితే ఇవేమీ జరగలేదు. ప్రతిభావంతుడు అయిన బాలీవుడ్ నటుడు జూన్ 2020లో ముంబైలోని తన గృహంలో మరణించినట్టు పోలీసులు కనుగొన్నారు. ఈ యువ నటుడి మరణంపై అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. సుశాంత్ మరణంలో యువ నటి రియా చక్రవర్తి ప్రమేయముండవచ్చని ఆరోపణలు వచ్చాయి. సుశాంత్ మరణంపై తలెత్తిన వివాదానికి ఆమే కేంద్రమయింది. ఇది ఆమెకు ఊహించని పరిణామం. వారాలు, నెలల తరబడి రియాను, ఆమె కుటుంబాన్ని మీడియా వెంటాడింది. పోలీసు దర్యాప్తును ఎదుర్కొన్నారు. సుశాంత్ మరణంలో రియా, ఆమె కుటుంబం ప్రమేయం ఉండి ఉంటుందని న్యూస్ టీవీ ఘోషించింది. తొలుత ప్రైమ్ టైమ్ టీవీ కథనాలు సుశాంత్ ఆత్మహత్య చేసుకునేలా అతడిని రియా, ఆమె కుటుంబమే ప్రేరేపించి ఉంటుందని సూచించాయి. ఆ తరువాత సుశాంత్ ఆత్మహత్య చేసుకోలేదని, హత్యకు గురయ్యాడని, అందుకు జరిగిన కుట్రలో రియా భాగస్వామి అని అభియోగాలు మోపాయి. సుశాంత్ ఆస్తులను కైవశం చేసుకునేందుకు రియా కుట్ర పూరితంగా ప్రయత్నించిందని ఆరోపించిన న్యూస్ టీవీ ఒక అంతర్జాతీయ మాదక ద్రవ్యాల అక్రమ రవాణా ముఠాలో భాగస్వామిగా ఉందని కూడా ఆమెను చిత్రించాయి. ఇలా ఆ యువ నటి పట్ల ద్వేషపూరితంగా ఎడతెగని దుష్ప్రచారం చేశాయి. అంతేనా? సుశాంత్‌కు చేతబడి చేసిందని కూడా విమర్శించాయి. రియాను 'మంత్రగత్తె' అని పేర్కొంటూ ఆమెను తీవ్రంగా దూషించాయి. సామాజిక మాధ్యమాల వైఖరి మరింత ఘోరంగా, భయానకంగా ఉన్నది. 'సుశాంత్‌కు న్యాయం జరగాలి' అనే ఉద్యమాన్ని ఆరంభించాయి. సుశాంత్ విషాద మరణానికి రియానే కారకురాలు అని గొంతుచించుకున్నాయి. ఈ ఆరోపణలు ఏవీ అప్పుడూ ఇప్పుడూ రుజువు కానేలేదు. అవి పూర్తిగా నిరాధారమైనవి. అయినప్పటికీ ఆమె ఒక నెలరోజుల పాటు జైలు వాసం చేయవలసివచ్చింది. న్యూస్ టీవీ తీరుతెన్నుల ఫలితంగానే ఈ శోచనీయమైన పరిణామాలు సంభవించాయి. రియాపై విమర్శలు, ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని ఇప్పుడు రుజువయింది. మరి ఐదు సంవత్సరాల క్రితం అప్పుడే ప్రారంభమైన వృత్తి జీవితం దాదాపుగా అంతమై పోయింది. ఉన్నత విద్యాభ్యాసానికి విదేశాలకు వెళ్లదలుచుకున్న ఆమె సోదరుడి స్వప్నాలను నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో దర్యాప్తు ఛిద్రం చేసింది. రియా తండ్రి సైనిక వైద్యుడు. పాతికేళ్లకు పైగా మన భౌగోళిక సరిహద్దుల రక్షకులకు ఆయన వైద్య సేవలు అందించారు. అయినా మీడియాలోని తోడేళ్ల గుంపు ఆయన్నీ వదలలేదు. తమ ఛానెల్‌కు టీఆర్‌పీ రేట్లను పెంచడమే లక్ష్యంగా పనిచేసే న్యూస్ యాంకర్ల మూలంగా ఒక మధ్యతరగతి వృత్తి నిపుణుల కుటుంబం సర్వనాశనమయింది. ఇదంతా కోవిడ్ విలయంలో చోటుచేసుకున్న మరో విషాదం. దేశమంతా లాక్‌డౌన్‌లో మగ్గిపోయిన కాలమది. సామాజిక దూరం నిబంధనలు పాటించేందుకు ప్రజలు ఇళ్లలోనే ఉండిపోయిన రోజులవి. అటువంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితిలో తీసుకోవలిసిన జాగ్రత్తలపై ప్రజలకు మార్గదర్శకత్వం వహించాల్సిన మీడియా 'ఇన్వెస్టిగేటివ్ జర్నలిజం' పేరిట పూర్తిగా అవాంఛనీయమైన వార్తలతో ప్రజలను తప్పుడు రీతుల్లో ఉద్దీపింపచేయడం జరిగింది. రియా చక్రవర్తి దురవస్థ నొక్కి చెప్పుతున్నదేమిటి? స్పర్థాత్మక మీడియా జగత్తులో ఒకటి రెండు మినహాయింపులతో న్యూస్ నెట్‌వర్క్‌ అన్నీ తమ నైతిక దిక్సూచిని కోల్పోయాయనే కదూ! 1990ల నడిమి సంవత్సరాలలో ఎంతో ఆశాజనకంగా ఆరంభమైన ప్రైవేట్ న్యూస్ టీవీ విప్లవాన్ని, టెలివిజన్ రేటింగ్ పాయింట్స్‌లో ప్రథమ స్థానంలో ఉండి తీరాలనే ఆరాటంతో అనైతిక మార్గంలో ముందుకు సాగిన మీడియా సంస్థలు పూర్తిగా వ్యర్థపరిచాయి. ఆ విప్లవం నిరర్థకమైపోయింది. అర్థవంతంగా జరగవలసిన వార్తా నివేదన అనవసర సంచలనాత్మకత సంతరించుకోవడం సాధారణమైపోయింది. అసలు ఘటనలపై కాకుండా ఏవో ఘోషలు, గందరగోళాలపైకి దృష్టి మళ్లేలా చేయడంలో న్యూస్ టీవీ ఆరితేరిపోయింది. దుష్ట స్వభావాలు, స్త్రీ ద్వేషం వలలో రియా చిక్కుకుపోయింది. ఒక స్వతంత్ర మహిళ, తన సొంత పేరు ప్రతిష్ఠలకు బాధితురాలు అయింది. లోకులను హీరోలు, విలన్లుగా విభజించిన మీడియా జగత్తు రియాను ఒక వగలాడి, లేదా దుష్టురాలుగా పరిగణించింది. 'సుశాంత్ ప్రభవిస్తున్న నటుడు. ఉజ్వల భవిష్యత్తు ఉన్నవాడు. రియాకు సహచరుడు. అమాయకుడు అయిన ఆ యువ నటుడిని ఆ 'స్వార్థ స్వభావి' తన సుఖ సౌఖ్యాలు, వృత్తిగత ఎదుగుదలకు తెలివిగా ఉపయోగించుకుంది'. వార్తల ముసుగులో ప్రసారితమవుతున్న టీవీ సీరియల్స్‌కు ఇంతకంటే మంచి ఇతివృత్తం మరొకటి ఉంటుందా? ఇక ఇప్పుడు అసలు ప్రశ్నకు వస్తాను: రియాను దూషించిన, ఆమె గౌరవాన్ని మంటగలిపిన వారిని తమ దుర్మార్గానికి జవాబుదారీలుగా చేయడం ఎప్పటికైనా జరుగుతుందా? రియా ఉదంతం కేవలం ఒక వ్యక్తి పరువుకు నష్టం కలిగించిన వ్యవహారం మాత్రమే కాదు. జర్నలిస్టులు అందరూ వార్తారచన ప్రక్రియలో పొరపాట్లు చేసే అవకాశమున్నది. తప్పుడు సమాచారమందించినందుకు పాత్రికేయులు తరచు లేదా అప్పుడప్పుడు క్షమాపణలు చెప్పుతుండడం కద్దు. అయితే రియా కేసు భిన్నమైంది. అది అధర్మ పాత్రికేయానికి ఒక తిరుగులేని నిదర్శనం. సుశాంత్ ఆత్మహత్య విషయంలో తాను చెప్పవలసిన విషయాలను వెల్లడించేందుకు అవకాశం లభించని ఒక నిస్సహాయ యువతి జీవితాన్ని గౌరవాన్ని మంటగలిపేందుకు బుద్ధిపూర్వకంగా చేసిన ప్రయత్నమది. ఆ క్లిష్ట కాలంలో ఆమె గోడు ఎవరు విన్నారు? ఆగస్టు 2020లో కన్నీటి పర్యంతమవుతూనే విరాగినిలా నిర్లిప్తంగా ఉండిపోయిన రియాను నేను ఇంటర్వ్యూ చేశాను. ఆమెతో మాట్లాడడానికి, ఆమె చెప్పేదాన్ని స్థిమితంగా, సానుభూతితో వినడానికి ప్రప్రథమంగా జరిగిన ప్రయత్నమది. ఆమెతో సంభాషించడం ద్వారా ఒక పాత్రికేయుడుగా నా విధ్యుక్త ధర్మాన్ని నిర్వర్తించాను. అయితే రియాను ఇంటర్వ్యూ చేసినందుకు సామాజిక మాధ్యమాలలో నాపై నిరసన వెల్లువెత్తింది. నన్ను పదే పదే విమర్శించారు. దూషించారు. రియాను కాపాడేందుకు నేను ప్రయత్నిస్తున్నట్టు దుయ్యబట్టారు. ఐదు సంవత్సరాలు గడిచిపోయాయి. రియా విషయంలో నా వైఖరి పూర్తిగా కాకపోయినప్పటికీ సరైనదేనని రుజువయింది. రియా తీవ్ర వ్యాకులత నెదుర్కొన్నది. అయితే ధైర్యంగా నిలబడింది. ఆమె నిజాయితీ నిరూపితమయింది. ఆమె జీవితంలో ఆశాజ్యోతి కొడిగట్టలేదు.. అయితే రియా ఎదుర్కొన్న భయానక పరిస్థితులు ముగింపునకు వచ్చేది ఆమెను ఆ కష్టాల పాలుచేసినవారు తమ దుర్మార్గానికి భారీ మూల్యం చెల్లించేలా చేసినప్పుడే అని నిక్కచ్చిగా చెప్పుతున్నాను. న్యూస్ టీవీ విశ్వసనీయతను, మీడియాపై ప్రజల నమ్మకాన్ని పున రుద్ధరించాలంటే రియాకు ఎదురైన అనుభవాలు పునరావృతం కాకూడదు. రియా తన జీవితంలో ఐదేళ్ల విలువైన కాలాన్ని

# మహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఒక స్వయం ఉపాధి యూనిట్

### మహిళా సంఘాలను ప్రోత్సహించాలి
### అధికారులకు జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్శ్ సురభి ఆదేశం



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి జిల్లామహిళా సంఘాల ద్వారా ప్రతి మండలానికి ఒక స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను సూచించారు.శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు, ఏ.పి.యం లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల స్వయం ఉపాధి, సాధికారత కొరకు ఎన్నో పథకాలు అమలు చేస్తూ మహిళా సంఘాలకు చెయుతనిస్తున్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని వనపర్తి జిల్లాలోని ప్రతి మండలంలో స్వయం ఉపాధి యూనిట్ నెలకొల్పే విధంగా మహిళా సంఘాలను ప్రోత్సహించాలని ఎ.పి.యం లను ఆదేశించారు. పెట్రోల్ బంక్, గోదాములు, రైస్ మిల్లు లేదా మరేదైనా వ్యాపారం మొదలు పెట్టే విధంగా వారికి అవగాహన కల్పించాలన్నారు. మహిళా సంఘాలు యూనిట్లు నెలకొల్పేందుకు ముందుకు వస్తె జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారాలు అందిస్తామని అవసరమైతే శిక్షణ సైతం ఇప్పిస్తామని తెలియజేశారు. యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు అత్యధికంగా ఐకెపి వారికి కేటాయిస్తామని తెలియజేశారు కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా ఉండేందుకు ఏఈవోల ద్వారా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుంది అని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు ఈ శిక్షణలో తప్పనిసరిగా పాల్గొనే విధంగా చూడాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ఈసారి మంచి నాణ్యమైన గన్ని బ్యాగులు అందజేస్తామని తెలియజేశారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో చనిపోయిన వారి స్థానంలో జీవించి ఉన్న వారి భాగస్వామికి వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడంలో అలసత్వం వద్దని ఆదేశించారు. వనపర్తి జిల్లాలో 451 మంది మరణించిన వృద్ధాప్య పెన్షన్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని, గ్రామం వారిగా వారి వివరాలు సేకరించి, మరణ ధృవీకరణ పత్రము, ఆధార్ కార్డు, భాగస్వామి బ్యాంక్ ఖాతా ఎంపీడీవో కార్యాలయంలో అందిస్తే ఏప్రిల్ 10 లోగా వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయడం జరుగుతుందని సూచించారు.వచ్చే విద్య సంవత్సరానికి పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు మహిళా సంఘాలకు ఆర్డరు ఇవ్వడం జరిగిందని, ఏ పాఠశాల విద్యార్థులకు ఎవరు బట్టలు కుట్టాలో మ్యాచింగ్ బ్యాచింగ్ పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థికి కొలతలు తీసుకొని విద్యార్థికి సరిపోయిన విధంగా బట్టలు కుట్టేవిధంగా చూడాలని సూచించారు. జూన్ 2 లోగా కనీసం ఒక జత యూనిఫారం సిద్ధం అయ్యే విధంగా చూడాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య పిడి డిఆర్డిఏ ఉమాదేవి డిపిఎం అరుణ ఏపిఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పంజాబ్ లో రైతులపై అణిచివేత,అక్రమకేసులపై నిరసన

### :కలెక్టర్ ఆఫీసు ముందు రైతు సంఘాల ధర్నా




**అగ్నిధార న్యూస్ ,(పెద్దపల్లి):** సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమిటీల రైతు సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా చేసి నిరసన తెలిపి కలెక్టర్ కి మెమోరెడం ఇవ్వడం జరిగిందనీ అఖిల భారత రైతు సంఘం రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య తెలిపారు. పంజాబ్ రాష్ట్రంలో అక్రమంగా నిర్బంధించిన రైతులపై, రైతు నాయకులపై పెట్టిన కేసులను బేషరతుగా ఎత్తివేసి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, పంటలకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కల్పించి, సమగ్ర చట్టం తీసుకురావాలని, కేంద్రంలోని మోడీ సర్కార్ ఇప్పటికైనా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, రద్దయిన మూడు నల్ల చట్టాలను మరో రూపంలో కార్పొరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చే విధంగా కొత్త చట్టాలను తీసుకొస్తున్నాడని వీటిని తక్షణమే రద్దు చేయాలని దుయ్యబట్టారు, లేనిచో ఎస్కేయం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతాంగ పోరాటాలకు సిద్ధం కావాలని రైతు సంఘాలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెల్తురు సదానందం, అఖిల భారత రైతుకుల సంఘం(ఏఐకేఎంఎస్) రాష్ట్ర నాయకులు మేరుగు చంద్రయ్య, ఎల్ భీమయ్య, ఏఐయుకేఎస్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి వెంకన్న, రైతు సామస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రైతు సంఘం జిల్లా కన్వీనర్ తాండ్ర సదానందం, ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొల్లూరు మల్లేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీ పి ఎఫ్) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గుమ్మడి కొమురయ్య, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె. విశ్వనాథ్, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్, ఏఐఎఫ్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రత్నకుమార్, మాస్ లైన్ జిల్లా నాయకులు గొల్లపల్లి చంద్రయ్య, టి. రాములు, బరపాటి మల్లయ్య, కె. రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## మతసామరస్యానికి పండగలు ప్రతీకలు



ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** మతసామరస్యానికి పండుగలు ప్రతీకలుగా మిగులుతాయని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు.శుక్రవారం కాంగ్రెస్ పార్టీ తరపున పెబ్బేరు మండల కేంద్రంలోని మసీదులో, ప్రభుత్వం తరపున సహారా ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఆయన హాజరయ్యారుఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే పండ్లను తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారుహిందూ ముస్లిం తేడా లేకుండా ఇలాంటి పండుగలు కలిసి జరుపుకోవడం ఐక్యతకు నాందిగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

## రామగుండం నియోజక వర్గ ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతం



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖనిలో శుక్రవారం జరిగిన రామగుండం నియోజకవర్గం ప్రెస్ క్లబ్ ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయి. డీజే ఎఫ్ జాతీయ, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కోల శ్రీనివాస్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లెపల్లి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిని ప్రసాద్ హాజరై ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించారు. అధ్యక్షులుగా పిల్లి రాజమౌళి, ఉపాధ్యక్షులుగా పోతుల జానయ్య, సంయుక్త కార్యదర్శిగా మామిడిపల్లి శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కన్నూరి జష్, కోశాధికారిగా మాతంగి శివరాజ్, ఉప కోశాధికారిగా మిట్టపల్లి అశోక్, కార్యవర్గ సభ్యులుగా ముక్కెర శ్రీనివాస్, కొండ్ర మధు శ్యామ్ స్వరూప్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.ప్రధాన కార్యదర్శి పదవికి పోటీ అనివార్యం కాగా మహంకాళి సంపత్, గుండవేన సదన్ కుమార్ లకు ఎన్నికల పరిశీలకులు బ్యాలెట్ పద్ధతిన ఎన్నికలు నిర్వహించారు. వీరిలో గుండవేన సదన్ కుమార్ 7 ఓట్ల ఆదిత్యంతో గెలిచారు. ఈ ఎన్నికల్లో మొత్తం 35 ఓట్లు ఉండగా 18 ఓట్లు గుండవేన సదన్ కుమార్ కు, 11 ఓట్లు మహంకాళి సంపత్ కు పోలయ్యాయి. మిగతా ఆరు ఓట్లు వివిధ కారణాలతో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోలేదు. ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తయిన అనంతరం ఎన్నికల పరిశీలకులు ఆయా పదవులకు ఎన్నికైన వారిని ఆమోదించి, ప్రకటించారు. ఈ ఎన్నికల్లో ఎన్నికైన నూతన కమిటి మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్, డి జె ఎఫ్ ప్రతిష్టతకు, ఉనికికి, విస్తృతికి కృషి చేయడమే కాక, జర్నలిస్టుల హక్కులు, మౌలిక సౌకర్యాలు, సమస్యలపరిష్కారం, జర్నలిస్టుల పట్ల అక్రమకేసుల బనాయింపులను, దాడులను ఎదుర్కోవడం, తదితర అంశాలపట్ల ప్రెస్ క్లబ్ నాయకత్వం ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు.రామగుండం నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఆవశ్యకతను గుర్తించి, శాశ్వత ప్రెస్ క్లబ్ ఏర్పాటు అయ్యే విధంగా ఎప్పటికప్పుడు తగిన సూచనలు చేస్తూ తమను ప్రోత్సహిస్తున్న డీజే ఎఫ్ జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు మోటపలుకుల వెంకట్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కోల శ్రీనివాస్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కల్లేపల్లి కుమార్ తదితర జాతీయ, రాష్ట్ర, జిల్లా నాయకులకు నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పిల్లి రాజమౌళి ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పరామర్శించిన మిత్ర బృందం



### .. 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేత.

**అగ్ని ధార న్యూస్ ,(పెద్దపల్లి).** పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గా పనిచేసిన సీనియర్ పాత్రికేయుడు బందెల రాజశేఖర్ కుటుంబాన్ని శుక్రవారం ఆయన స్వగ్రామం చిన్నరాతుపల్లి లో ఆయన కుటుంబాన్ని 1998- 99. జెడ్ పి ఎస్ ఎస్ కాల్వ శ్రీరాంపూర్ నందు చదివిన పదవ తరగతి మిత్ర బృందం పరామర్శించారు. ఇటీవల జనవరి 4న రోడ్డు ప్రమాదంలో కుడి కాలును కోల్పోయిన బందెల రాజశేఖర్ కుటుంబానికి ఆర్థిక భరోసా అందిస్తూ మిత్రబృందం 20వేల రూపాయలు పోస్ట్ ఆఫీస్ ద్వారా సాయం అందించారు. త్వరగా కోలుకోవాలని ఆరోగ్యంగా ఉండాలని భరోసాన్ని కల్పిస్తూ అభిప్రాయం వ్యక్తం చేశారు. మిత్ర బృందం తంగళ్ళపల్లి ప్రవీణ్. ఎస్ రవి. కత్తుల రాజేందర్ కానుగంటి రాజేందర్ అల్లముల దేవేందర్ యాదవ్ . ఆర్ శ్రీనివాస్. ఓ లాల. రాజేందర్. బండారి చంద్రకళ మోసం నిర్మల మిత్రబృందం అందరి సహకారంతో వీరి కుటుంబానికి అందించారు.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం



### శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి
### : రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా

అగ్ని ధార న్యూస్,( రామగుండం): రామగుండం పోలీస్ కమిషనరేట్లో సుదీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. శుక్రవారం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ - 1850, ఏ ఆర్ ఎస్ఐ లు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ -2389 లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా సిపి మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్పూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపర్డెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ కు రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకి రెడ్డి పర్యటన



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజక వర్గం లోనీమాడుగుల మండలం
కాట్రా గాని తండా శ్రీ తుల్జా భవానీ మాత నూతన దేవాలయంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహిస్తున్న ప్రత్యేక పూజ కార్య క్రమంలో ఐక్యత ఫౌండేషన్ ఛైర్మన్ టాస్క్ సి ఓ ఓ సు%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొననున్నారు. కావున ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులు అందుబాటులో ఉన్న అభిమానులు, శ్రేయోభిలాషులందరు పాల్గొనగలరు.

## ఆర్జీవన్ లో స్ట్రక్చర్ సమావేశం



### యాజమాన్యం దృష్టికి పలు సమస్యలు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** రామగుండం ఏరియా 1 జియం కార్యలయంలో సంస్థ గుర్తింపు సంఘం ప్రతినిధులు,వివిధ విభాగాల అధికారులతో ఆర్జీ1జిఎం డి.లలిత్ కుమార్ స్ట్రక్చర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ గత నెలలో జరిగిన నిర్మాణాత్మక సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు కొన్ని పరిష్కారం అయ్యాయని,మరికొన్ని త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గుర్తింపు సంఘం ప్రతినిధులు వివిధ సమస్యలపై చర్చించారు.జిడికె వన్ ఇంక్లయిన్ లో మ్యాన్ రైడింగ్ చైర్ సిస్టం సర్ఫేస్ నుండి 12 లెవెల్ వరకు ఏర్పాటు చేయాలని,ఆర్జీ వన్ లో ఉన్న అన్ని క్యాంటీన్ లలో చపాతి మెషీన్లు వెంటనే ఉపయోగంలోకి తీసుకురావాలని,జిడికె ఓసిపి 5 లో బ్లాస్టింగ్ సెక్షన్ లో ఎక్స్ ప్లోజివ్ ను ట్రాన్స్పోర్ట్ చేసి వ్యాన్ ను 3 ఒకటి ఏర్పాటు చేయాలని,కార్మికులను పని స్థలాల్లోకి తీసుకువెళ్లేందుకు క్యాంపర్ వెహికల్ ను ఏర్పాటు చేయాలని,ఆర్జీవన్ జీయం ఆఫీస్ పక్కన ఉన్న గ్రౌండ్లో ఓపెన్ జిమ్ ను ఏర్పాటు చేయాలని,ఆర్జి వన్ ఏరియాలో ఉన్న గనులలో బిట్ షార్పనర్ లకు డస్ట్ అలవెన్స్ చెల్లించాలని,సింగరేణి హాస్పిటల్ లో రేడియాలజిస్ట్ ను ఏర్పాటు చేసి వెంటనే ఆల్ట్రాసౌండ్ స్కానింగ్ మిషను వినియోగంలోకి తీసుకురావాలని,రెండు స్విమ్మింగ్ పూల్ ల నీటికోసం మంజూరైన బోర్లు వేయలని,జిడికె 11 ఇంక్లైన్ లో సపోర్ట్ మెన్ ముఖద్దం,లైన్మెన్ ముఖద్దం,టెండాల్ మొఖద్ధం పోస్టులు ఖాళీగా ఉన్నవి. వాటిని భర్తీ చేయాలని,ఏరియా వర్క్ షాప్ లో ఎలక్ట్రిషన్లు, ఫిట్టర్లను భర్తీ చేయాలని,జిడికె టూ ఇంక్లైన్ లో ఓవర్ మెన్ రూంలలో కంప్యూటర్లు,కూలర్లు పర్నిచర్ ను ఏర్పాటు చేయాలని,వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందున సెక్యూరిటీ విభాగంలో అన్ని పోస్టుల వద్ద పని చేస్తున్న సెక్యూరిటీ గార్డులకు చలువ పందిళ్ళు ఏర్పాటు చేసి,చల్లని తాగు నీటిని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఏఐటియుసి డిప్యూటీ సెక్రటరీ మడ్డి ఎల్లయ్య,బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం,రంగు శ్రీనివాస్,యస్ఓటు జిఎంగోపాల్ సింగ్,డిజియం పర్సనల్ కిరణ్ బాబు,అధికారులు డివి రావు,చంద్ర శేఖర్,రమేష్,కిరణ్ రాజ్ కుమార్,జితేందర్ సింగ్,వర ప్రసాద్,శ్రీనివాస్,రవీందర్ రెడ్డి,హన్మంత రావు,రాజన్న,ఎఐటియుసి నాయకులు మదమ మహేష్,వెంకట రెడ్డి,మల్లిఖార్జున్,అశోక్,సిద్ధమల్ల రాజు పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన సమతా సైనిక దళ్ నాయకులు

**అగ్ని ధార న్యూస్,(రామగుండం):** స్థానిక గోదావరిఖని ప్రశాంత్ నగర్ కు చెందిన సమతా ఫౌండేషన్ సభ్యుడు రాణవెన శంకర్ తండ్రి కనకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. శుక్రవారం నిర్వహించిన వారి దశదినకర్మలకు సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై మృతుడు కనకయ్య(గట్టయ్య) చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు రాపెల్లి కుమార్, కుమ్మరి యువరాజ్, ముడిమడుగుల సురేష్, గూడూరు లవన్ కుమార్ , వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

**వారందరికీ బ్యాంక్ ద్వారా జీతాలు ఇవ్వాలి.**

**రిక్షా కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి.**

**ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఎ.గౌస్ , ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు అధ్యక్షులు మద్దెల దినేష్ లు**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా పని చేస్తున్న రిక్షా కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వారందరికీ ఏజెన్సీ ద్వారా కాకుండా బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని కోరుతూ నగర పాలక సంస్థ ఇంచార్జీ కమీషనర్ కు ఏఐటీయుసి నగర సమితి పక్షాన వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏఐటీయుసి నగర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం ఎ గౌస్ పేర్కొన్నారు. శుక్రవారం వినతి పత్రం ఇచ్చిన అనంతరం ఆయన ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తో కలిసి మాట్లాడుతూ కార్పొరేషన్ లో పని చేస్తున్న రిక్షా కార్మికులను చెత్త కార్మికులుగా పిలవడం బాధాకరమని వారిని చులకనగా చూడటం సరైంది కాదని, వారికి ప్రత్యేక గుర్తింపు ఇచ్చే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా రిక్షా కార్మికులు బ్రతుకు తెరువు కోసం, కుటుంబ పోషణ కోసం కార్పొరేషన్ లో గత 23 సంవత్సరాలుగా వివిధ డివిజన్ లలో ఉన్న గృహాలకు వెళ్లి చెత్త ను సేకరిస్తూ నగరాన్ని శుభ్రంగా ఉంచుతున్నారని అటువంటి వారికి చాలిచాలని జీతాలు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రిక్షా కార్మికులను శ్రమ దోపిడి కి గురి చేయడం సరైంది కాదని ఆయన అన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నా కార్పొరేషన్ యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన ఆరోపించారు. అదేవిధంగా వారికి ఉద్యోగ భద్రత తో పాటు డ్రెస్ కోడ్ అమలు చేయాలని, వారికి పని ముట్లు ఉచితంగా ఇవ్వాలని, రైన్ కోట్లు, చెప్పులు, బెల్లం అందజేయాలనీ, అదే విధంగా కనీస వేతనాలు అమలు చేయాలని, బ్యాంకు ద్వారా జీతాలు చెల్లించాలని, వారికి



ఇన్సూరెన్స్ వర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తదితర సంక్షేమ పథకాలను వారికి వర్తించే విధంగా కార్పొరేషన్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిక్షా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పోరాటాల ద్వారానే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను పెంచుకుందాం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం)** భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి ఆడెపు శంకర్ రాష్ట్ర నాయకులుగా గూడూరు వైకుంఠంలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమని ఎంపిక చేసిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదములు తెలుపుతూ కార్మిక పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు .తెలంగాణ ప్రగతిశీల భవన, ఇతర నిర్మాణ కార్మిక సంఘం (దేశ వ్యాప్తంగా సుమారు 25 కోట్ల మంది భవనిర్మాణ కార్మికులు పనిచేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది కార్డు హెూల్డర్స్ ఉన్నారు. వీరి ద్వారా ప్రభుత్వాలకి కోట్లాది రూపాయలు సంక్షేమ బోర్డుల్లో నిధులు జమైన తిరిగి కార్మిక వర్గం కోసం ఖర్చు పెట్టడంలో ప్రభుత్వం విఫలమైనాయి అని అన్నారు. నిత్యం ప్రభుత్వాలు ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పండే వరకు ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తామని రాజకీయ నాయకులు ఆచరణలో కష్టపడే భవన నిర్మాణాల కార్మికుల బాగోగులు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. సంక్షేమ బోర్డులో నిజమైన కార్మిక సంఘాలకే ప్రాతినిధ్యం లేకపోవడం బోర్డు వైఫల్యానికి, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. సంక్షేమ పథకాలు ఇప్పుడు అమలైతున్నవి అరవొకరంగా ఉన్న అవి కూడా కార్మిక వర్గానికి అందించడంలో లేబర్ అధికారుల లక్ష్యం నిండుగా ఉన్నదన్నారు. కార్డ్ పొందే విధంగా విధానంలో, సంక్షేమ పథకాలు లబ్ధి పొందే విషయంలో సరళమైన పద్ధతుల్లో ఆన్లైన్ విధానాల్ని రూపొందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న సంక్షేమ ఫైల్స్( క్లెయిమ్స్) అన్నిటిని వెంటనే క్లియర్ చేసి డబ్బులు వర్కర్లకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో అందమైన భవనాలు నిర్మిస్తున్న భవనిర్మాణ కార్మికుల బతుకులు లో చీకటి నిండిందన్నారు . పూటకి 47 రూపాయలు కూడా ఖర్చు చేయని ప్రజలు దేశంలో 100 కోట్లు ఉంటే ఈ దేశం ఎలా అభివృద్ధి చెందినట్టుగా అని ప్రశ్నించారు. ఆదోని, అంబానీలు గంటకి కోట్లు సంపాదిస్తున్న వాళ్ళ ఆస్తి రోజురోజుకీ కోట్లాదిగా పెరుగుతున్న వైనం ఒకవైపు మరోవైపు పేదలు కార్మికుల బతుకులు రోజురోజుకు క్షీణిస్తున్న పట్టించుకోని పాలకవర్గం మరోవైపు ఉందన్నారు. బీజేపీ నా కాంగ్రెస్ అయినా బిఆర్ఐ సేన పెట్టుబడుదారుల ధనవంతుల కోసం పనిచేసే పాలకవర్గ పార్టీలకు నీతిని అర్థం చేసుకొని కార్మిక వర్గం సమరశీలంగా తమ హక్కుల కోసం చట్టాలు అమలు కోసం నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలి

ప్రభుత్వం 2022 కోట్ల రూపాయల సంక్షేమ బోర్డు లో ఉన్న నిధులను ఇతర పథకాలకు, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు మల్లించడం కోసం కుట్ర పన్నుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా కార్మిక వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ఉన్న చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్స్ గా తీసుకొచ్చి కార్మికుల ప్రయోజనాలు నెరవేర్చకుండా పెట్టుబడిదారుల, ధనికుల ప్రయోజనాలే ప్రధానంగా ఉందన్నారు. భవననిర్మాణ కార్మికులు కనీస పెన్షన్ 6000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు సంక్షేమ పథకాల పెంపు కోసం నిరంతరం పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

# చౌదర్ పల్లి గ్రామంలో త్రాగు నీటి వాటర్ ప్లాంట్ పునర్మినానికి హామీ



**టాస్క్ సిఓఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల పరిధిలోని చౌదర్ పల్లి గ్రామంలో గ్రామ ప్రజల త్రాగునీటి సౌకర్యార్థం 70,000 డెబ్బై వేల రూపా యలు వెచ్చించి అర్ ఓ వాటర్ ప్లాంట్ మిషన్ ను మరమ్మత్తు చేయంచడానికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,గ్రామంలో, తాగు నీటి సమస్యే కాదు గ్రామానికి ఏ అవసరం ఉన్నా ఏ సమస్య ఉన్నా వాటిపరిష్కారానికి తన వంతుగా సహకారం అందిస్తానని అభయ మిచ్చారు.చౌదరిపల్లి నా సొంతూరు నా ఊరికి ఇప్పటికే సీసీ కెమెరాల ఏర్పాటు,గల్లీ గల్లీ కి సీసీ రోడ్ల నిర్మాణం , పాఠశాలలో మౌళిక సదు పాయాల ఏర్పాటు చేయించాను ఇంకా గ్రామాభివృద్ధికి సహకారం అందిస్తానని ,గ్రామాభివృద్ధికి పార్టీలకతీతంగా పని చేయాలని చెప్పారు.ఈ సందర్భంగా గ్రామస్తులు నాయకులు మాట్లాడుతూ, గత ఏడు సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన త్రాగు నీటి శుద్ధి కేంద్రం / అర్ ఓ వాటర్ ప్లాంట్ మిషన్స్ పనిచేయక గత వారం రోజులుగా త్రాగు నీటి కోసం ప్రజలు తీవ్రంగా ఇబ్బందిపడుతున్న విషయం మేము కలిసి చెప్పిన వెంటనే తక్షణమే మరమ్మత్తు చేయిస్తానని మెకానిక్ తో మాట్లాడి మరమ్మత్తు పనులు చేయాలని చెప్పిన సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి కి గ్రామ ప్రజలం ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని వారికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, వెంకటయ్య,చంద్రశేఖర్, కొండల్ యాదవ్,మల్లయ్య,బాలరాజు, శ్రీశైలం, ప్రతాప్ రెడ్డి, రంజాన్,రామదాసు, స్వామి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆలయ నిర్మాణానికి 10 వేల రూపాయల విరాళం అందజేత

**సింగల్ విండో డైరెక్టర్ శేఖర్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల పరిధిలోని మర్రి గుంత తండాలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ మోక్తాల శేఖర్ 10 వేల రూపా యలు విరాళం అందజేశారు.ఈ సందర్భం గా శేఖర్ మాట్లాడుతూ,ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటలో ఉండి సహాయ సహకారాలు అందజే స్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో, మాజీ వార్డు సభ్యులు చందులాల్ ,చందర్, గోపి నాయక్, బొజ్జ నాయక్, జయేందర్, పంతు రామ్ సింగ్, రవి, మణిపాల్, తావూరియా నాయక్, తండవాసులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలోని మరో 35 మంది మహిళలకు ఉద్యోగావకాశాలు

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గం నుండి ఇప్పటికే ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో 132 మంది మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గానికి చెందిన మరో 35 మంది నిరుద్యోగ మహిళలకు తుక్కగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగింది.ఈ సందర్భంగా టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు మరిన్ని ఉద్యోగ అవకాశాలు అందిస్తూ,అన్ని సామాజిక వర్గాల మహిళలకు ఉపాధి అవకాశాలు పెంచేందుకు, ఆర్థికంగా స్వయం సమృద్ధం చేయడమే లక్ష్యంగా ఫౌండేషన్ పని చేస్తోందని,నియోజకవర్గ వ్యాప్తంగా మరింత మంది మహిళలు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తున్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో,కంపెనీ ప్రతినిధులతో పాటు ఫౌండేషన్ సభ్యులు రచ్చ శ్రీరాములు,రవి యాదవ్, జాన్సీ,గంగా,తదితరులు పాల్గొన్నారు.

# క్రిమిసంహారక మందు సేవించి యువకుడు మృతి.



**ముత్తారం(అగ్నిదారా న్యూస్ ):-**ముత్తారం మండల కేంద్రానికి చెందిన రొయ్యల రాజకుమార్(తెలంగాణ తేజ్ రిపోర్టర్)వయస్సు 26 సంవత్సరాలు17-03/2025 సోమవారం రోజున మద్యం మత్తులో గడ్డి మందు సేవించగా ముత్తారం ప్రాథమిక హాస్పటల్ కు వెళ్ళగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ ఆరోగ్య హాస్పటల్లో చికిత్స పొందుతూ అక్కడి నుండి మరల వరంగల్లోని ఎంజీఎం హాస్పటల్లో చికిత్స పొందుతూ 27/03/2025 గురువారం రోజున మృతి చెందాడు.తల్లి రొయ్యల కొమరమ్మ ముత్తారం ఎస్సై గోపతి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం అప్పుల బాధతో గడ్డి మందు సేవించాడని నా కొడుకు ఆత్మహత్యకు ఎవరు అర్హులు కాదని, నాకు ఎవరి మీద అనుమానం లేదని ఫిర్యాదు మేరకు ఎస్ఐ గోపతి నరేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లుగా తెలిపారు.

# ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ :**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఆధ్వర్యంలో పరిగి నియోజకవర్గ ముస్లిం సోదరులకి పరిగి లోని బృందావన్ గార్డెన్ లో శుక్రవారం నాడు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. అలాగే ముస్లిం సోదరులందరికీ పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ముస్లింలు పవిత్రంగా భావించే రంజాన్ మాసం లో నిష్టతో ఉంటారని అలాగే అల్లా అందర్నీ దయతో మంచిగా చూడాలని అలాగే అందరికీ మంచి జరగాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ గఫార్ ఖాన్ , మైనార్టీ అధ్యక్షులు ఎండి మార్బుల్, మైనార్టీ నాయకులు సాబేర్, ఖాదర్ మిగతా మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి



**ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలి**

**జనగామ శివాలయం అభివృద్ధికి 6 కోట్ల నిధులు ఇవ్వాలి**

**.సీఎం రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కనీ ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుతో కలిసి వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్యే**

. **అగ్ని దార న్యూస్,( రామగుండం):** రామగుండం ప్రజల చిరకాల కోరిక పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, తద్వారా ఇక్కడ ఉపాధి అవకాశాలు వస్తాయని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయం తో పాటు పలు సమస్యలపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తో సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాదులో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో ప్రకటించిన మాదిరిగా రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు చేయాలని వినతిలో మంత్రితో కలిసి ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కోరారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా జన్ కో, ట్రాన్స్ కో లో పనిచేస్తున్న ఆర్టిజెన్సును గుర్తించాలని కోరారు. విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఆర్టిజెన్సును రెగ్యులరైజ్ చేయాలని పేర్కొన్నారు. గోదావరిఖని పట్టణ శివారు గోదావరి నది పక్కనే జనగామ గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ త్రిలింగ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు చేయాలన్నారు. ప్రాముఖ్యతను సంతరించుకున్న జనగామ శివాలయానికి విధులు కేటాయిస్తే అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధానంగా సింగరేణి వ్యాప్తంగా 6 జిల్లాలలో పెండింగ్లో ఉన్న డిపెండెంట్ మారుపేర్ల బాధితులకు సంస్థలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

సింగరేణి వ్యాప్తంగా విజిలెన్స్ ఎంక్వయిరీ పేరుతో వీరు మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే వీరికి సంస్థలో అవకాశం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించారు. అదేవిధంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ను మంత్రి శ్రీధర్ బాబు తో వెళ్ళి కలిశారు

# రైతు రుణమాఫీ, రైతు భరోసా పై కేటీఆర్ సవాల్ విసరడం సిగ్గుచేటు

**తలకొండపల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, టిఆర్ఎస్ ప్రభుత్వం 9 ఏళ్లు పాలించి లక్ష లోపు రుణమాఫీచేయ లేకపోయారు.అని ఒకే ఏడాదిలో రైతు రుణమాఫీ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.21 వేల కోట్లు ఖర్చు చేసింది.తెలంగాణ రైతుల కష్టాన్ని చూసిన ఒక రైతు కుటుంబంలో జన్మించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.21 వేల కోట్ల రుణమాఫీ రాష్ట్రాన్ని దివాలా తీయించి ఆర్థిక విధ్వంసాన్ని చేసిన మీకు రైతు రుణమాఫీ మరియు రైతుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదు అని డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు.

# రైతులకు 2కోట్ల రుణాల చెక్కులు పంపిణీ



**పిఏసిఎస్ ఛైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణంలోని పిఏసి ఎస్ కార్యాలయంలో ఛైర్మన్ తలసాని జనార్ధన్ రెడ్డి ఆద్వర్యంలో సమావేశం నిర్వహించి 24 మంది రైతులకు రెండు కోట్ల రుణాల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సింగల్ విండో డైరెక్టర్లు దేశం పుల్లారెడ్డి, రాజా వర్ధన్ రెడ్డి, రాము నాయక్, సిఈవెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఛైర్మన్ జనార్దన్ రెడ్డి అధ్యక్షణ బడ్జెట్ సమావేశం




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షణ 2025-2026 వార్షిక బడ్జెట్ రూపొందించడం జరిగింది. ఈసందర్భంగా ,పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం పి ఎ సి ఎస్ ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని జనార్దన్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో, పిఎసిఎస్ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలి



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్:** పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని శుక్రవారం మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేఎం. నారాయణ అన్నారు. నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కి మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ ప్రజల తరఫునుండి ప్రభుత్వన్ని కోరారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ రామ్మోహన్ రెడ్డి ప్రజల అభిప్రాయాలను నిబద్ధతతో గౌరవిస్తూ నియోజకవర్గానికి ఎనలేని సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి నాయకత్వంలో పరిగి నియోజక వర్గం అనేక అభివృద్ధి పనులు సిఎం . రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని .గత 30 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు మంత్రి పదవి లేదు.కమతం రాంరెడ్డి తర్వాత ఇప్పటి వరకు పరిగి నియోజకవర్గానికి మంత్రి పదవి లేదు.మరింత అభివృద్ధి చెందాలంటే ప్రాంతం వెనకబడి ఉంది.మా నియోజకవర్గనికి మంత్రి పదవి ఇవ్వాలని నియోజకవర్గ అభివృద్ధి పథంలో ముందుకు సాగేందుకు ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి కు మంత్రి పదవి ఇవ్వడం అత్యవసరమని వెల్లడించారు.

# గుడుంబా అమ్ముతున్న వ్యక్తిని పట్టుకున్న పోలీసులు..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 28:** గుడుంబా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తిని తహసిల్దార్ ముందు బైండ్ ఓవర్ చేసిన మందమర్రి పోలీసులు మందమర్రి పట్టణంలో తేదీ :27 మార్చి నాడు పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు, దొర్ల బంగ్లా ఏరియాకి చెందిన మానుపాటి సంపత్ అనే వ్యక్తి గుడుంబా అమ్ముతున్నట్లు సమాచారం రాగా, ఎఎస్ఐ మాజీద్ సిబ్బందితో కలిసి దాడి చేసి,అతని దగ్గర 2 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేసినట్లు మందమర్రి అదనపు ఎస్ఐ. శ్రీనివాస్ తెలిపారు.ఇకమీదట అతను మళ్లీ ఎలాంటి నేరం చేయకుండా సత్ప్రవర్తనతో ఉండుటకు గాను మందమర్రి తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగింది.

# శ్రీ చైతన్య స్కూల్‌లో గ్రాడ్యుయేట్ డే వేడుకలు

## ప్రాథమిక విద్య పూర్తి చేసిన విద్యార్థుల ఆనందం

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 28:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో శ్రీ చైతన్య స్కూల్‌లో ఐదో తరగతి విద్యార్థుల గ్రాడ్యుయేట్ డే వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ప్రాథమిక విద్యను పూర్తి చేసి ఆరవ తరగతిలో అడుగుపెడుతున్న విద్యార్థులు ఈ వేడుకలో ఆనందంతో పాల్గొన్నారు. "ఇది మా చిన్నతనంలోని చిరస్మరణీయమైన అనుభూతి. మాకు మార్గదర్శకులుగా నిలిచిన ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు.మిడిల్ స్కూల్‌లో కొత్త అవకాశాలను ఎదుర్కొనేందుకు ఉత్సాహంగా ఉన్నాం" అని వారు వెల్లడించారు.పాఠశాల ప్రిన్సిపాల్ రమేష్ మాట్లాడుతూ, "ఈ గ్రాడ్యుయేషన్ విద్యార్థుల జీవితంలో మరొక ముందడుగు. కొత్త తరగతిలో మరింత పట్టుదలతో ముందుకు సాగాలి" అని సూచించారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు.తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేయగా, విద్యార్థుల గ్రూప్ ఫోటోలు వేడుకకు మరింత ఉత్సాహాన్ని తీసుకువచ్చాయి. పాఠశాల యాజమాన్యం ఆరవ తరగతిలో విద్యార్థులు మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించింది.ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులైన ఇంచార్జ్ మేడం సునీత,శ్వేత, భవిత,సుజాత, అంజుమ,స్రవంతి, స్వప్న,లయ తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీలో పలువురి చేరిక



**ముఖ్య అతిథి జోనల్ కోఆర్డినేటర్ కాదశి రవీందర్**
**మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్**

**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 28:** బహుజన్ సమాజ్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో పలువురు యువకులు పార్టీలో చేరారు,పార్టీలో చేరిన యువత నాగుల కిరణ్ బాబు ముత్యం నిహాల్ వర్మ కు జోనల్ కోఆర్డినేటర్ కాదశి రవీందర్ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.జోనల్ కోఆర్డినేటర్ గా నియమితులైన కాదశి రవీందర్ ని, శాలువాతో సన్మానించిన బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు దాగం శ్రీనివాస్ మంచిర్యాల పట్టణ నాయకులు కుమ్మరి కృష్ణ చైతన్య మధుబాబు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పిస్తున్నాం

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** . తెలంగాణలో మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలంగాణ ఏరియా రీజినల్ మేనేజర్ కరణ్ అన్నారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో శుక్రవారం మోర్ 79వ బ్రాంచిని ఎస్ ఎఫ్ టి ప్లీజ్ పెద్ద పెల్లిలో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోర్ సూపర్ మార్కెట్ల ద్వారా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. మోర్ సూపర్ మార్కెట్ ద్వారా నాణ్యమైన ప్రతి ఒక్క వస్తువును అందజేయడం జరుగుతుందని మళ్లీ చాలా గృహ ఉపయోగకర వస్తువుల్లో నిత్యావసర వస్తువుల్లో రాయితీ డిస్కౌంట్ ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే ఈ సందర్భంగా ఏరియా మేనేజర్ నల్లగొండ సందీప్ మాట్లాడుత... ప్రజలకు కస్టమర్లకు మరింత చేరువయేందుకే పెద్దపల్లిలో మోర్ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మల్యాల రమేష్ గౌడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా అందజేసిన సిఐ.శశిధర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 28:** మంచిర్యాల జిల్లా మందమర్రి పట్టణంలో ప్రజా సేవ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. రంజాన్ తోఫా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి వారిని రంజాన్ తోఫా సీఐ శశిధర్ రెడ్డి, చేతుల మీదుగా ముస్లిం కుటుంబాలకు ఇవ్వడం జరిగింది.అనంతరం సిఐ మాట్లాడుతూ...ముస్లిం సోదరులు ఎంతగానో ఆదరించే అల్లా కు ఈనెల ఎంతో గానో భక్తిశ్రద్ధలతో ఉపవాసం ఉంటూ భక్తి నీ చాటుకుంటారు.ప్రతి ఒక్కరు మతాలకు అతీతంగా వచ్చే ఉగాది పండుగ మరియు రంజాన్ పండుగ కలసి శాంతియుతంగా జరుపుకోవాలని అని అన్నారు.వ్యవస్థాప అధ్యక్షుడు షేక్ అజీమోద్దీన్, మాట్లాడుతూ...ప్రజలంతా ముస్లిం,హిందూ అన్నతమ్ముల్లాగా పండుగ జరుపుకోవాలనీ అలాగే ఇంతటి మహా కార్యక్రమానికి సహకరించిన బిర్లా టి ఎస్ ఎం జాడి రాజు, కి ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ.ప్రజా సేవ వెల్ఫేర్ సొసైటీ తరఫున మంచిర్యాల జిల్లా ప్రజలందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.కా ర్యక్రమంలో.. మందమర్రి పట్టణ అధ్యక్షుడు నందిపాడు రాజ్ కుమార్, కార్యదర్శి సంజీవ్ పట్టెల్, మండల అధ్యక్షుడు సకినాల శంకర్, జవిద్ పాషా, ఎండి ఇసాక్ ,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డులలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించండి..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మార్చి 28:** యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మందమర్రి మండల%మందమరి పట్టణంలో ఉన్న 24 వార్డులలో గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మందమర్రి మున్సిపల్ కమిషనర్ తుంగ పిండి రాజలింగంను మర్యాదపూర్వకంగా కలిసిన,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వైస్ ప్రెసిడెంట్ మాయా తిరుపతియాదవ్,ముఖ్యంగా,ఎండల తీవ్రత అధికంగా ఉందని ఎండల వలన నీటి ఎద్దడి లేకుండా చూడాలని,కరెంటు కోతలు లేకుండా చూడాలని వీధి దీపాలను కొన్నిచోట్ల లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున ఆ ప్రదేశాలలో వీధి దీపాలను ఏర్పాటు చేయాలని,డ్రైనేజీ సిస్టం సరిగా పనిచేసే లాగా చూడాలని,మందమర్రి లో ఉన్న పలు సమస్యల పై మున్సిపల్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది. సానుకూలంగా స్పందించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చిన మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగం.వారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకులు.

# ఎంపీడీఓ అధ్యక్షతన కార్యదర్శి పదవి విరమణ కార్యక్రమం



**అగ్నిధార న్యూస్ మంథని :** పెద్దపల్లి జిల్లా మంథని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శశికళ అధ్యక్షతన ఖానాపూర్ పంచాయతీ కార్యదర్శి కొండపర్తి ఆనందాచారి పదవి విరమణ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పంచాయతీ అధికారి టి.శేశయ్య సూరి , గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి ఖనాపూర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయ మంథని సిబ్బంది , మంథని మండలం పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఉపాది హామీ మంథని మండల కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవం



**అగ్నిధార న్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం ఇందూర్ గ్రామంలో శ్రీనల్లపోచమ్మతల్లి బోనాల మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించడం జరిగింది,ముందుగా అమ్మవారికి అభిషేకం,ప్రతేక పూజాకార్యక్రమాలు నిర్వహించి భక్తులు నైవేద్యాలు పెట్టి,ఒడి బియ్యం పోశారు,అనంతరం డప్పుచప్పుళ్ల నడుమ శివసత్తుల పునకాలతో పురవీధులగుండా ఊరేగింపు నిర్వహించి మహిళలు అమ్మవారికి బోనాలను సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సొసైటీ చైర్మన్ హనుమంతు మాజీ ఎంపిటిసి మహంకాళి సంగారెడ్డి జిల్లా ఇన్చార్జి బీఎస్పీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ రాయికోడ్ మండల పరిధిలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు శ్రీ సాయి ఫర్టిలైజర్స్- చిమ్నాపూర్ మన గ్రోమోర్ సెంటర్ - రాయికోడ్ శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్స్ - రాయికోడ్ పిఏసిఎస్ - ఇందూర్ దుకాణాల ను తనిఖీ చేశారు తనిఖీ లో బాగంగా జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ మాట్లాడుతూ ఎరువుల,విత్తన, పురుగుమందుల లైసెన్సు లను ఎప్పటికప్పుడు రెన్యువల్ చేసుకోవాలి రోజు వారీ ఎరువుల వివరాలను స్టాక్ రిజిష్టర్ లలో తప్పనిసరిగా పొందుపరచాలి అలాగే ప్రతి ఎరువుల షాప్ లలో స్టాక్ బోర్డులు పెట్టి,రోజువారీ ఎరువుల వివరాలు పొందుపరచాలి అని తెలియజేశారు ఈ తనిఖీలో రాయికోడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ , రాయికోడ్ మండల వ్యవసాయ అధికారి సారిక పాల్గొన్నారు

# ఘనంగా షబ్-ఎ-ఖాదర్ వేడుకలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండలంలో షబ్-ఎ-ఖాదర్ వేడుకలు గురువారం రాత్రి ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. కమాన్ పూర్ తదితర ప్రాంతాల్లో షబ్ ఏ ఖాదర్ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా మసీదుల్లో ముస్లిం సోదరులంతా రాత్రంతా జాగారం నిర్వహించారు. ఈ రాత్రిని పవిత్ర రాత్రి అని ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ దిగివచ్చిన రాత్రి. అలాగే ఆ మసీదుల్లో రాత్రంతా నమాజ్ చేసి జాగారాలు నిర్వహించారు. పలువురు యువకులు ఖురాన్ పటించారు. ఆయా మసీదుల్లోని మత గురువులు ఈ రాత్రి విశిష్టత గురించి వివరించారు. అలాగే కఠోర ప్రార్థనలు చేశారు. కురాన్ వచనాలు మొదట ప్రవక్త అవతరించిన రోజును వివరించారు. ఈ రాత్రి 1000 నెలల కంటే ఎక్కువ పవిత్రతను కలిగి ఉండటం జరుగుతుందని తెలిపారు. ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, షౌకత్ ఖాన్, ఇంతియాజ్, మథీ న్ ఖాన్, ఇజాజ్ ఖాన్, షేర్ ఖాన్, జలీల్, అజ్జు, యూసఫ్, అహ్మద్ ఖాన్, ఇమామ్ సెట్, షేక్ అలీ, తదితరులు పాల్గొన్నారు..

## అల్విదా శుక్రవారం భారీ ఎత్తున నమాజులు

కమాన్ పూర్ మండలంలో అల్విదా శుక్రవారం ముస్లిం సోదరులు భారీ ఎత్తున నమాజ్ చేశారు.రంజాన్ నెల శుక్రవారంను అల్విదా శుక్రవారం అంటారు. కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు గుండారం రొంపి కుంట గ్రామాల్లోని మజీద్ ల లో ముస్లిం సోదరులు వెళ్లి అల్విదా శుక్రవారం గురించి మత గురువులు షోయబ్ ఆలం వివరించారు.

ఈ వేడుకల్లో రఫీ అహ్మద్ ఖాన్, మాజీ ఉపసర్పంచ్ కలీం, షౌకత్ ఖాన్, వసీం ఖాన్, 108 హబీబ్, లల్లు, అఫ్సర్, తో పాటు ముస్లిం సోదరులు పాల్గొన్నారు



# అక్రమ మట్టి సీజ్

2.32 కోట్ల రూపాయల జరిమానా విధించిన మైనింగ్ అధికారులు.

నేటికీ చెల్లించని ఇటుక బట్టి యాజమానులు.

ఆరు నుండి ఏడు అక్రమ మట్టి నిలువలను గుర్తింపు.

రెండు మూడు రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక.

౨-మట్టి కుప్ప వద్ద ఉన్న జెసిబి మిషన్ సీజ్ చేసిన రెవెన్యూ అధికారులు.

అనుమతి లేకుండా చెరువు మట్టి తరలిస్తే కఠిన చర్యలు.

పెద్దపల్లి మైనింగ్ ఏడి శ్రీనివాస్.

**అగ్నిధార ( పెద్దపల్లిక్రైమ్ )** పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 2022 సంవత్సరంలో ఇటుక బట్టి యజమానులు అవసరాల కోసం చెరువులలోని మట్టిని రెవెన్యూ, నీటిపారుదల శాఖ, మైనింగ్ శాఖల, పర్యవేక్షణలో మైనింగ్ శాఖ అధికారులు అనుమతులు ఇచ్చారు. నాడు అనుమతికి మించి తీసి అక్రమంగా నిల్వ ఉంచిన చెరువు మట్టిని అపరాధ చెల్లించకుండా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైనింగ్ ఏడి శ్రీనివాస్ హెచ్చరించారు. గత కొద్దిరోజులు సంవత్సరాలుగా అక్రమంగా ఉంచిన మట్టిని గత కొద్ది రోజులుగా తరలిస్తున్నారని వచ్చిన సమాచారం మేరకు శుక్రవారం మైనింగ్ ఏడి చెరువు పక్కన, రోడ్డు పక్కన నిల్వ ఉంచిన మట్టి కుప్పలను పరిశీలించారు. అక్కడే ఉన్న జెసిబి మిషన్ ని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏ డి శ్రీనివాస్ మాట్లాడుతూ... 2022లో ఊర చెరువులో ఆరు ఇటుక బట్టీల యజమానులు అనుమతుల కోసం దరఖాస్తు చేసుకోగా వారికి మట్టి తవ్వకాలకు పరిమితులతో కూడిన అనుమతులు ఇచ్చామని తెలిపారు. కానీ అనుమతులకు మించి అక్రమంగా మట్టి తీశారని సమాచారం మేరకు వచ్చి అక్రమ మట్టి కుప్పలను గుర్తించి సీజ్ చేశామన్నారు. గతంలో అక్రమంగా తీసిన మట్టికి సుమారు 2.32 కోట్లు అపరాధ రుసుము వేశామని తెలిపారు. 2023లో పెనాల్టీ చెల్లించాలని డిమాండ్ నోటీసులు ఇచ్చినప్పటికీ ఈరోజు వరకు అపరాధ రుసుము చెల్లించలేదని తెలిపారు. అక్రమంగా నిల్వ ఉంచిన మట్టిని సీజ్ చేశామని తెలిపారు. పూర్తిస్థాయి నివేదికను రెండు మూడు రోజుల్లో నివేదిక తయారు చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.



# భూముల వేలం...రచ్చేంటీ



**హైదరాబాద్ :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన విద్యార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూమి వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. యూనివర్శిటీకి చెందిన భూములను వేలం వేయటమేంటని ప్రశ్నిస్తున్నారు. ఈ భూమి యూనివర్శిటీకి చెందినదని? ఇక్కడ జీవ వైవిద్యాన్ని దెబ్బతీసేలా ప్రభుత్వ చర్యలున్నాయని ఆరోపిస్తున్నారు. ఓవైపు విద్యార్థుల ఆందోళన చేస్తుండగా? మరోవైపు ప్రభుత్వ స్పందన మరోలా ఉంది. ఆ భూములతో యూనివర్శిటీకి సంబంధం లేదని స్పష్టం చేస్తోంది. ఆ 400 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి చెందినదే అని చెబుతోంది. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని నిర్ణయించామని అంటోంది. అసలు హెచ్ సీయూ భూముల వివాదమేంటి..? విద్యార్థుల ఆందోళనకు కారణాలేంటి..? వంటి వాటిపై అంశాలకు సంబంధించిన ముఖ్యమైన విషయాలు ఇక్కడ తెలుసుకోండి?

**ఊఅజ భూముల వివాదం – ముఖ్యమైన విషయాలు:**

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ పరిధిలో(కంచ గచ్చిబౌలి) 400 ఎకరాల భూమిని టీజీఐఐసీ ద్వారా 400 ఎకరాలను వేలం వేసేందుకు తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఇప్పటికే బిడ్డింగ్స్ కూడా దాఖలయ్యాయి.

400 ఎకరాల భూముల వేలాన్ని యూనివర్శిటీ విద్యార్థులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఆ భూములపై రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం లేదని? ఆ 400 ఎకరాలు యూనివర్శిటీకి చెందినవి చెబుతున్నారు.

ప్రభుత్వ నిర్ణయంతో యూనివర్శిటీ ప్రాంతంలో జీవ వైవిధ్యాన్ని కోల్పోయే పరిస్థితి ఉంటుందని విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఈ భూమి మొదట విశ్వవిద్యాలయానికి చెందినదని అని చెబుతున్నారు. వేలం

నిలిపివేయాలని విద్యార్థులతో పాటు విశ్వవిద్యాలయ బోధనేతర సిబ్బంది కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీకి కూడా లేఖ రాశారు. విశ్వవిద్యాలయం యొక్క విలువైన వనరులను దోచుకునేలా భూములను వేలం వేస్తున్నారు హెచ్ సీయూ విద్యార్థి జేఏసీ ఆరోపిస్తోంది. వీరికి పలువురు ప్రకృతి ప్రేమికులు కూడా మద్దతునిస్తున్నారు. అటవీ ప్రాంతాన్నిఅభివృద్ధి చేస్తే నగరానికి సమీపంలో కొలువైన జీవవైవిధ్యం అంతరించిపోయే ప్రమాదం ఉందని అంటున్నారు.

హెచ్‌సీయూ భూముల చరిత్ర చూస్తే? ఈ యూనివర్శిటీని 1974లో ఏర్పాటు చేశారు. ఆ సమయంలో 2,300 ఎకరాల భూమిని కేటాయించారు. పలు విభాగాలకు కేటాయింపులు చేయగా.. ప్రస్తుతం 1800 ఎకరాల వరకు భూమి ఉందని లెక్కలు చెబుతున్నాయి. అయితే తెలంగాణ ప్రభుత్వం, యూనివర్శిటీ మధ్య ఉన్న భూవివాదానికి కంచ గచ్చిబౌలిలోని అటవీ భూమి కేంద్రంగా ఉంది. నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం(2003)లో 400 ఎకరాల భూమిని క్రీడా సౌకర్యాల అభివృద్ధి పేరిట ఐఎంజీ అకాడమీస్ భారత ప్రైవేట్ లిమిటెడ్‌కు కేటాయించింది. ఐఎంజీ ఆ ప్రాజెక్టును ప్రారంభించలేదు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలటంతో?. 2006లో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి కేటాయింపును రద్దు చేసింది.

ఇదే విషయంపై ఐఎంజీ హైకోర్టును ఆశ్రయించింది. దీనిపై విచారణ జరగా? ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తూ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును కూడా ఐఎంజీ ఆశ్రయించింది. అక్కడ కూడా వారి పిటిషన్‌ను కొట్టివేసింది. శేరిలింగంపల్లి డిప్యూటీ కలెక్టర్, తహసీల్దార్‌లు రెవెన్యూ రికార్డుల ఆధారంగా ఈ 400 ఎకరాలను ప్రభుత్వ భూమిగా ధ్రువీకరించారు. ఈ భూమికి అటవీ శాఖకు ఏ సంబంధం లేదని ప్రభుత్వం ప్రకటన కూడా విడుదల చేసింది. ఈ భూమిని ఇటీవలే టీజీఐఐసీకి కేటాయిస్తూ ఉత్తర్వులు కూడా ఇచ్చింది. ఈ భూమిని వేలానికి కూడా ఇటీవలే ప్రకటన జారీ కాగా.. బిడ్డింగ్స్ దాఖలయ్యాయి.

భూముల వేలాన్ని ఖండిస్తున్న విద్యార్థులు? ఆందోళన చేస్తున్నారు. అయితే ఈ ఆందోళనల నేపథ్యంలో తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీలో స్పందించారు. “25 ఏండ్ల క్రితం బిల్లీరావుకు(ఐఎంజీ)గచ్చిబౌలిలో భూమిని కేటాయించారు. ఆ భూమితో సెంట్రల్ యూనివర్సిటీకి ఎలాంటి సంబంధం లేదు. ఇప్పటి వరకు బిల్లీరావు నుంచి భూమిని వెనక్కు తీసుకోలేదు. ఓపెన్ ఆక్షన్ ద్వారా పెట్టుబడుల కోసం అంతర్జాతీయ సంస్థలకు ఇవ్వాలని ముందుకు వస్తే.. అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడులకు తీసుకొచ్చేందుకు అక్కడ విస్తరణ చేయాలనుకుంటున్నాం” అని చెప్పారు. రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కూడా ఇదే విషయంపై స్పందించారు. టీజీఐఐసీ అభివృద్ధి చేస్తున్న 400 ఎకరాల భూమిలో బఫెలో లేక్, పికాక్ లేక్ వంటి ప్రకృతి ప్రదేశాలు లేవు. యూనివర్శిటీ భూములను తీసుకోవటం లేదని చెప్పారు. విశ్వవిద్యాలయంలోని రెండు సరస్సులతో పాటు అక్కడి ప్రకృతిని కూడా రక్షిస్తామని చెప్పారు.

విద్యార్థుల ఆందోళనకు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) మద్దతు తెలిపింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన పలువురు విద్యార్థి సంఘాల నాయకులు.. మంగళవారం కేటీఆర్ ను కలిశారు. తమ ఉద్యమానికి మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. యూనివర్సిటీ కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉన్న నేపథ్యంలో?. ఈ అంశాన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్లేందుకు కూడా మద్దతు అందిస్తామని కేటీఆర్ హామీ ఇచ్చారు. ఈ భూములను వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే అక్కడి వైవిధ్యమైన జీవవైవిధ్యం మరియు వృక్షజాలం నశించి?. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు.

## ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో పచ్చదనం,మాదక ద్రవ్యాల మీదఅవగాహనర్యాలీ




**అగ్నిధారన్యూస్ గోదావరిఖని:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల గోదావరిఖని ఎన్ ఎస్ ఎస్ యూనిట్ 2,3 ల ఆధ్వర్యం లో గత4రోజులుగా జరుగుతున్న క్యాంపులోఈ 5వరోజులో భాగంగావిద్యార్థులుయూనిట్ 2ఆధ్వర్యంలో పచ్చదనంమీద అవగాహన ర్యాలీ ని,యూనిట్ 3 ఆధ్వర్యంలోమాదక ద్రవ్యాల మీదఅవగాహనర్యాలీని నిర్వహించారని,దీని వలన సమాజంలో,యువత లో కొంత మార్పు వస్తుందని ప్రిన్సిపాల్ డా. జైకిషన్ ఓఝా తెలిపారు. సమాజంలో మార్పు తేవడంలోభాగస్వాములం కావడం ఎంతో తృప్తినిస్తుందని ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు తమ అభిప్రాయలనువ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో యూనిట్ 2 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. నరేష్, యూనిట్ 3 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కిరణ్మయి, డాసురేష్ మరియు విద్యార్థులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మన భవిష్యత్ మనమే నిర్మించుకుందాం, భావితరాల భవిష్యత్తుకు కదలిరండి!

ఆవుల రాజేష్ యాదవ్ వర్కింగ్ ప్రెసిడెంట్



**అగ్నిధారన్యూస్ గోదావరిఖని 30 మార్చి** 2025 ఆదివారం రోజున ఉదయం 10గంటలకు యాదవ చారిటబుల్ ట్రస్ట్ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వస్తి శ్రీ విశ్వ వసు నామ సంవత్సర ఉగాది పురస్కార్ – 2025 కార్యక్రమముకు యాదవ కుటుంబ సభ్యులందరినీ పేరుపేరునా ఆహ్వానిస్తూ రామగుండం నియోజకవర్గంలో యాదవ కుల బంధువులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని రామగుండం వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల రాజేష్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ప్రారంభము ఉదయం 9:30 నిమిషాలకు శ్రీకృష్ణ భగవాన్ పూజా కార్యక్రమం తో ప్రారంభం అవుతుందని తెలిపారు. కార్యక్రమ స్థలము: రాధాకృష్ణగార్డెన్ రంగాపూర్ పెద్దపల్లి జిల్లా.

## వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి :** జమాఅత్–ఎ–ఇస్లామీ హింద్ సభ్యులు, పౌరులు పెద్దపల్లి ఫారాన్ మసీద్ వద్ద వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా శుక్రవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ముస్లిం సమాజపు హక్కులను హననం చేస్తుందని నిరసనకారులు ఆరోపించారు. జాంగాన్ జిల్లా అధ్యక్షుడు ఖాలీద్ సయీద్ ప్రసంగిస్తూ కేంద్ర ప్రభుత్వ వక్ఫ్ చట్ట సవరణ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సవరణలు వక్ఫ్ సంపత్తుల నిర్వహణలో అనవసరమైన ప్రభుత్వ జోక్యానికి దారితీస్తాయన్నారు. ముస్లిం సమాజం కోసం సామాజిక–ఆర్థిక సంక్షేమానికి ఈ వక్ఫ్ సంస్థలు కీలకమైనవని గుర్తు చేశారు. వక్ఫ్ సవరణ బిల్లు ప్రాథమికంగా ఉన్న మతపరమైన, రాజ్యాంగబద్ధమైన హక్కులపై దాడి చేయడమేనని అభిప్రాయపడ్డారు. ఈ బిల్లును ప్రభుత్వం వెనక్కు తీసుకునే వరకు శాంతియుత నిరసనలను కొనసాగిస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు తబ్రేజ్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ ఆస్తులను తన నియంత్రణలోకి తీసుకోవాలనే కుట్రలు పన్నుతోందని ఇది న్యాయసమ్మతం కాదన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజం సంక్షేమం కోసం మాత్రమే ఉపయోగించబడాలని, ప్రభుత్వ ప్రయోజనాల కోసం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా అవగాహన పెంచుకుని, నిరసనను బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి యూనిట్ అధ్యక్షుడు ఎంఎహెచ్ జావీద్ నేతృత్వంలో జెఐహెచ్ కార్యకర్తలు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## ఇఫ్తార్ విందుల ద్వారా స్నేహభావం పెంపొందుతుంది

సిమెంట్ ఫ్యాక్టరీ అధ్యక్షుడు బయ్యపు మనోహర్ రెడ్డి

**కమాన్ పూర్ :** ఇఫ్తార్ విందులు ద్వారా స్నేహ పూర్వక వాతావరణం పెంపొందిస్తాయని లోక కళ్యాణ అర్థమే ఉపవాస దీక్షలు ముస్లిం సోదరులు చేపడతారని బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ పర్మినెంట్ కార్మికుల అధ్యక్షుడు కన్నాల సింగల్ విండో చైర్మన్ బయ్యపు మనోహర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాలకుర్తి మండల పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో ముస్లిం సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులతో ఉపవాస దీక్షలో ఉన్న వారితో పలు రకాల పండ్లు డ్రై ఫ్రూట్స్ వారికి అందించారు . అనంతరం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు సోదర భావాన్ని పెంపొందించడంతో పాటు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయని పవిత్ర రంజాన్ పండుగ మాసంలో ముస్లిం మైనార్టీ లకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం బహు పుణ్య కార్యక్రమం అన్నారు. అన్ని కులాలు మతాలు సమానమే నన్న భావాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు దోహదపడతాయని, పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం మైనార్టీలు ఉపవాసం ఉండి తమ యొక్క దైవాన్ని భక్తిశ్రద్ధలతో మసీదులలో ప్రార్థనలు చేసి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అల్లాను వేడుకుంటారని స్పష్టం చేశారు. సర్వమత సారాంశం ఒక్కటేనన్న భావాన్ని ప్రజల్లో కల్పించాలని కోరారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com